APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | మంగళవారం | 03-12-2024 | సంపుటి : 15 | సంచిక : 146 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



## 5న ఇందిరమ్మ ఇళ్ల యాప్ ఆవిష్కరణ

8లో



**విలేకరులు కావలెను!**
ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ నిరాటంకంగా వెలువడుతున్న 'నీలగిరివార్త' దినపత్రికకు తెలంగాణవ్యాప్తంగా విలేకరులు కావలెను. ఆసక్తి ఉన్న వారు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.
- ఎడిటర్, నీలగిరివార్త.

# ఎన్ని రోజులు ఈ నిర్బంధాలు.. ఈ మోసాలు!

- రేవంత్ సర్కార్‌పై మాజీమంత్రి జగదీశ్ రెడ్డి ధ్వజం
- గురుకులాల్లో విషాహారం బీఆర్ఎస్ కుట్ర అనడానికి సిగ్గుండాలి.
- విద్యార్థులే రోడ్ల మీదకు వస్తున్నరు. ఎంత మందిని అడ్డుకుంటవు
- స్కూల్ పిల్లలకు అన్నం సరిగా పెట్టలేని దద్దమ్మ ప్రభుత్వం ఇది
- విద్యాశాఖ మంత్రిగా ముఖ్యమంత్రే ఉండటం దుర్మార్గం
- కనీసంకోదండరాంకైనా సీఎం విద్యా శాఖను కేటాయించటంలో విఫలం




**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
ఈ ఏడాది కాలంలో రేవంత్ ప్రభుత్వం సత్తా తెలిసిపోయింది. కేవలం పోలీసులతో పాలన చేస్తున్నారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ధ్వజమెత్తారు.ఎన్ని రోజులు ఈ నిర్బంధాలు ఎంతకాలం ఈ మోసాలు అని నిప్పులు చెరిగారు. తెలంగాణ భవన్‌లో బాల్క సుమన్, గెల్లు శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ మళ్లీ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారు. గురుకులాల్లో స్థితిగతులను అధ్యయనం చేయడానికి వెళ్లిన బీఆర్ఎస్వీ నాయకులను పోలీసులు అడ్డుకుంటున్నారు. కేసీఆర్ హయాంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలోగురుకులాలు అద్భుతం గా తీర్చిదిద్దబడితే రేవంత్ ప్రభుత్వం వాటిని నాశనం చేస్తోంది. కేసీఆర్ హయాంలో గురుకుల విద్యార్థులు ఎవరెస్టుతో పాటు కిలిమంజారో పర్వతం అధిరోహించారు అని జగదీశ్ రెడ్డి గుర్తు చేశారు. గురుకులాల్లో అధ్వాన్నంగా ఉన్న పరిస్థితులను అధ్యయనం చేయడానికి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో కమిటీ వేశాం. మా విద్యార్థి విభాగం గురుకులాల్లో సమస్యలు అధ్యయనం చేస్తే రేవంత్ రెడ్డికి వచ్చిన ఇబ్బంది ఏంటి? అసెంబ్లీ సమావేశాలున్న నేపథ్యంలో ప్రభుత్వానికి

మిగతా 2వ పేజీలో...



## తెలంగాణలో ఘోర దుర్ఘటన

- నెత్తురోడిన బీజాపూర్ హైవే
- క్షతగాత్రుల ఆర్తనాదాలతో భీతావహ పరిస్థితులు
- రోడ్డుపక్క కూరగాయల వ్యాపారుల పైకి దూసుకెళ్లిన లారీ
- పదిమంది స్పాట్ డెడ్, 20 మందికి తీవ్ర గాయాలు
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం
- క్యాబిన్‌లో ఇరుక్కుపోయిన లారీ డ్రైవర్



**నీలగిరివార్త - రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (రాజీవ్):**
రంగారెడ్డి జిల్లాలో లారీ బీభత్సం సృష్టించింది. రోడ్డు పక్కన కూరగాయలు అమ్ముకునేవాళ్ల పైకి లారీ దూసుకెళ్లింది. చేవెళ్ల మండలం ఆలూర్ గేట్ దగ్గర ఈ దుర్ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు స్పాట్‌లోనే చనిపోయినట్లు తెలిసింది.ఏడుగురు ప్రాణాపాయస్థితిలో ఉన్నట్లు తెల్సింది. ఈ ఘటనలో 20 మందికి తీవ్ర గాయాలు అయినట్లు తెలిసింది. కాళ్లు, చేతులు విరిగి కొట్టుమిట్టాడుతున్న క్షతగాత్రుల ఆర్తనాదాలతో ఆ ప్రాంతంలో భీతావహ పరిస్థితులు కనిపించాయి. లారీ డ్రైవర్ క్యాబిన్‌లో

- మిగతా 2లో...


## ఒకేసారి ఎస్సై ఆత్మహత్య మహిళా కానిస్టేబుల్ హత్య

- తెలంగాణ పోలీస్ శాఖలో కలకలం
- ఎన్‌కౌంటర్ ఏమైనా ఎస్సై ఆత్మహత్యకు కారణమా?
- ఎన్‌కౌంటర్ జరిగిన రాత్రే ఎస్సై హరీష్ సూసైడ్
- హైదరాబాద్ హయత్‌నగర్‌లో మహిళా పీసీ హత్య



2లో

## మరో ఇంటర్ విద్యార్థి బలి




- నారాయణ కాలేజీలో ఘటన
- కాలేజీ యాజమాన్యం వేధింపులు?
- కాలేజీ వద్ద పోలీసు బందోబస్తు

2లో



## కేసీఆర్ ఒక వేగుచుక్క

- ఎమ్మెల్సీ కవిత
- కేసీఆర్ పాలనలో వరదలా నిధులు
- ఇప్పుడు రాష్ట్రంలో ప్రజల తిట్లు

2లో

## రేవంత్‌రెడ్డి దళిత ద్రోహి

- మండిపడ్డ ఎమ్మెల్యే పాడి కౌశిక్
- దళితబంధు ఇవ్వకుండా మోసం చేసిన సీఎం



2లో

## మన్యంలో భయంభయం

- ఏజెన్సీలో ఎన్‌కౌంటర్ అలజడి
- కాల్పులతో దద్దరిల్లిన చెల్పాక-ఐలాపూర్ అడవి
- ఒక్కసారిగా మావోయిస్టుల డెన్‌పై కాల్పులు
- అరకిలోమీటర్ మేర పడిఉన్న మృతదేహాలు
- ఏడుగురు మృతితో మన్యంలో చెదిరిన ప్రశాంతత
- మృతుల్లో ఆరుగురు ఛత్తీస్‌గఢ్ వాసులే!
- అటు ప్రభుత్వ విజయోత్సవాలు. ఇటు పీఎల్‌జీఏ వారోత్సవాలు



**చెన్నూరి అన్వేషి, బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
అటు పీఎల్‌జీఏ వారోత్సవాలు, ఇటు ప్రజా పాలన విజయోత్సవాల నేపథ్యంలో జరిగిన భారీ ఎన్‌కౌంటర్ ములుగు ఏజెన్సీలో అలజడి సృష్టించింది.సుమారు 15 ఏండ్లకు పైగా నిశబ్ధంగా ఉన్న ఏటూరునాగారం అటవీ ప్రాంతంలో జరిగిన హోరాహోరీ ఎదురు కాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. భారీగా ఆయుధాలు, సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఐలాపూర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్ అనంతరం మావోయిస్టులు చింతగూడెం వద్ద ఆర్టీసీ బస్సును పేల్చి వేశారు. ఆదివారం తెల్లవారుజామున మండలంలోని చెల్పాక-ఐలాపూర్ అటవీ ప్రాంతంలో గ్రేహౌండ్స్ పోలీసులు మావోయిస్టుల మధ్య జరిగిన భీకర పోరులో ప్రశాంతంగా ఉన్న పచ్చని అడవి ఎరుపెక్కింది. మావోయిస్టులు గత కొంతకాలంగా ఏటూరునాగారం

- మిగతా 2లో...

### మృతదేహాలను వారి బంధువులకు చూపండి : హైకోర్టు



మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌పై పౌరహక్కుల సంఘం నేడు హై కోర్టులో నేడు లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది.దీనిపై విచారణ జరిగింది. పోలీసులు బూటకపు ఎన్‌కౌంటర్ చేశారని పౌరహక్కుల సంఘం తరఫు న్యాయవాది వాదించారు. భోజనంలో మత్తు పదార్థాలు కలిపి మావోయిస్టులను

- మిగతా 2లో...



### ఆ మాట చెబితే వినలేదు

ఎన్‌కౌంటర్‌పై ఎస్పీ శబరీష్ క్లారిటీ

2లో

## తిమ్మాపూర్‌లో కోకాకోలా కంపెనీ

- ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి
- గజ్వేల్‌లో తొలిసారి పర్యటన
- సీఎం వెంట మంత్రులు పొన్నం, శ్రీధర్‌బాబు, కొండాసురేఖ



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
సిద్దిపేట జిల్లా బండ తిమ్మాపూర్‌లో రూ.1000 కోట్లతో నిర్మించిన కోకాకోలా కంపెనీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ప్లాంట్‌లో కలియతిరిగారు. కూల్ డ్రింక్ తయారీ వివరాలను అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రేవంత్‌రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గజ్వేల్ నియోజకవర్గంలో పర్యటించడం ఇదే తొలిసారి. సీఎం వెంట మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు,

## ఈ నెలలో 2 లక్షల ఉద్యోగాలు

- యూనివర్సిటీ వ్యవస్థాపన దినోత్సవాల్లో మంత్రి శ్రీధర్ బాబు
- పద్మభూషణ్ డాక్టర్ వరప్రాద్ రెడ్డికి విశిష్ట పురస్కారం ప్రదానం
- కోటి రూపాయలు అందించిన డాక్టర్ వరప్రాద్ రెడ్డికి కృతజ్ఞతలు




**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
శ్రీరాములు విశ్వవిద్యాలయం 39 వ్యవస్థాపన దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాష, మన రాష్ట్ర నైపుణ్యం ప్రపంచ వ్యాప్తంగా తెలిసేలా కృషి చేసిన మహనీయులకు ధన్యవాదాలు తెలిపారు. ఇక, పద్మ భూషణ్ డాక్టర్ వరప్రాద్ రెడ్డికి విశిష్ట పురస్కారం ప్రదానం

- మిగతా 2లో...

## సరికొత్తగా తెలంగాణ తల్లి విగ్రహం

- ఆ రూపంవెనుక సీక్రెటిదేనా?
- తెలంగాణ పల్లెతనం ఉట్టిపడేలా తయారీ
- వ్యవసాయం, బతుకమ్మ సందేశాల నమూనా
- విదేశాల్లో మాదిరి రాత్రి కాగానే లేజర్ ఫౌంటెన్

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణ వ్యవసాయం, బతుకమ్మ, శ్రమజీవనం,పోరాటం,ఇలా అన్ని సందేశాలు ఇచ్చే విధంగా తెలంగాణ తల్లి విగ్రహన్ని రూపోందిస్తున్నట్లు తెలిపారు. దీని కోసం ఇప్పటికే సీఎం రెండుమూడుసార్లు ఎవరికీ చెప్ప కుండా విగ్రహం తయారు చేస్తున్న ప్రాంతానికి వెళ్లి పరిశీలన చేసినట్లుగా సమాచారం. తెలంగాణ సచివాలయ ప్రాంగణంలోప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతిష్టించబోతున్న తెలంగాణ తల్లి విగ్రహం హైదరాబాద్ నగర శివార్లల లో రెడీ అవుతోంది. దీన్ని అత్యంత గోప్యంగా డిజైన్ చేయిస్తోంది. పెద్ద అంబర్ పేట గండి చెరువు దగ్గరలోని ఓ శిల్పి దీన్ని తయారు చేస్తున్నారు. తెలంగాణ సచివాలయం ముందు దీని కోసం ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమి పూజ చేశారు. డిసెంబర్ 9 న ఆవిష్కరించడానికి రెడీ అవుతున్నది. రాత్రి కాగానే



లేజర్ ఫౌంటెన్ ఏర్పాటు

ఇక తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయబోయే ప్రదేశంలో పెద్ద ఫౌంటైన్‌ను, రాత్రికాగానే లేజర్ ఫౌంటైన్ ను ఏర్పాటు చేయనున్నారు. దీన్ని ట్యాంక్ బండ్ పైకి, ఎన్టీఆర్ మార్గ్ లోకి వచ్చే సందర్శకులకు సైతం అనుమతి ఇవ్వనున్నారు. ఇప్పుడు పెట్టబోయే విగ్రహం కోసం సాదరణ సందర్శకుల కోసం ప్రత్యేక గేటును కూడ ఏర్పాటు చేయనున్నారు. అయితే ప్రస్తుతం సర్కార్ ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహిస్తుంది. డిసెంబర్ 9వ

- మిగతా 2లో...

## ప్రభుత్వ పాఠశాలలోనే పైసా వసూల్

- ప్రభుత్వ పాఠశాల అంటేనే నేటి సర్కార్‌కు చులకనెందుకు?
- నిద్రావస్థలో ప్రకాశం జిల్లా విద్యాశాఖ : యూత్ కాంగ్రెస్ నేత దాసరి రవి
- ఏసీ రూములకే పరిమితమైన జిల్లా విద్యాశాఖ
- తూతూ మంత్రంగా తనిఖీల నివేదికలు
- ఏళ్ల తరబడి స్థానచలనం లేని కొందరు ఉద్యోగులు
- విద్యార్థుల రక్తం తాగుతున్న ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యం
- జిల్లాలో ఎక్కడ కనిపించని విద్య హక్కు చట్టం ఆనవాళ్లు

**బ్యూరో ఇన్చార్జి (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్)- నీలగిరివార్త:**
విద్య అనేది వ్యక్తి ప్రగతికే కాదు,మొత్తం జాతి నిర్మాణానికి,పురోగతికి కూడా ప్రాథమిక విద్య పునాది వంటిది.ప్రాథమిక విద్యను నేర్చుకునే పిల్లలను మరింతమందిని చేర్చుకోవడంలో, వారు మధ్యలో మానకుండా కొనసాగేలా చూడడంలో,హాజరు శాతాన్ని మెరుగుపరచడంలో, దేశ జనాభాలో దాదాపుగా మూడింట రెండువంతులమందికి అక్షరాస్యతను విస్తరించడంలో ఇటీవలి సంవత్సరాలలో ఇండియా ఎంతో ప్రగతి సాధించింది.ఇండియా ఆర్థిక ప్రగతికి ఒక ప్రధాన సాధనంగా మనదేశంలో విద్యా వ్యవస్థ మెరుగుదలను తరచు ప్రస్తావించడం కూడా జరుగుతున్నది. అయితే, అదే సమయంలో,మనదేశంలో ప్రాథమిక విద్య నాణ్యత పరంగా అందించ



డంలో ఇంకా ఆందోళన కలిగిస్తూనే ఉన్నది. పైన పేర్కొన్న ఉదాంతమంతా నాణ్యా నికి ఓవైపు బొమ్మ అనుకుంటే,అదే నాణ్యానికి మరొకవైపు బొరుసు సంగతి చూద్దాం..! రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ప్రవేటు పాఠశాలలకు ధీటుగా విద్య,వసతులు అందించాలని సంకల్పంతో ప్రతిష్టాత్మంగా పని చేస్తుంటే అందుకు భిన్నంగా

- మిగతా 2లో...

నీలగిరి వార్త
మంగళవారం
03- 12- 2024

# కేసీఆర్ మొక్క కాదు..
# ఒక వేగుచుక్క

- ఎమ్మెల్సీ కవిత
- కేసీఆర్ పాలనలో వరదలా నిధులు
- ఇప్పుడు రాష్ట్రంలో ప్రజల తిట్లు



**నీలగిరివార్త - హైదరాబాద్ :**
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మొక్క అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం హాస్యాస్పదంగా ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. కేసీఆర్ మొక్క కాదు పీకేయడానికి కేసీఆర్ ఒక వేగుచుక్క అని కొనియాడారు. రేవంత్ రెడ్డి గురువులకే చుక్కలు చూపించి తెలంగాణ సాధించిన శక్తి కేసీఆర్ అని కవిత ప్రశంసించారు. ఎమ్మెల్సీ కవిత నివాసంలో కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టి వేధిస్తే ఊరుకోబోము. ముఖ్యమంత్రి, మంత్రులు అదే పనిగా తిట్ల పరిపాలన చేస్తున్నారు. కేసీఆర్ పాలనలో నిధులు వరదలయ్యి పారేవి ఇప్పుడు రాష్ట్రంలో తిట్లు పారుతున్నాయని కవిత విమర్శించారు.

# రేవంత్ రెడ్డి దళిత ద్రోహి

- మండిపడ్డ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి
- దళితబంధు ఇవ్వకుండా మోసం చేసిన సీఎం
- దళితులను ఇబ్బంది పెడుతున్న హుజూరాబాద్ ఏసీపీ
- స్థానిక ఏసీపీ, సీఐలపై ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
దళిత బంధు నిధులు ఇవ్వకుండా దళితులను మోసం చేసిన సీఎం రేవంత్ రెడ్డి దళిత ద్రోహిగా మిగిలిపోతారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నిప్పులు చెరిగారు. తెలంగాణ భవన్‌లో పాడి కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. దళితబంధుకు హుజూరాబాద్ నియోజకవర్గాన్ని కేసీఆర్ పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్నారు. మొదటి విడత దళిత బంధు లబ్ధిదారులకు ఇచ్చాం. హుజూరాబాద్ నియోజకవర్గంలో రెండవ విడత దళితబంధు ఇవ్వాలని నేను అసెంబ్లీలో అడిగాను. కానీ రెండవ విడత దళితబంధు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్రీజ్ చేసింది. 33 జిల్లాల్లో దళితబంధు ఆపాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆర్డర్ ఇచ్చింది. హుజూరాబాద్ నియోజకవర్గంలో దళితబంధు నేను ఆపానని అంటున్నారు. తెలంగాణలో రెండు లక్షల మందికి దళిత బంధు ఇచ్చాం. దళితబంధుతో అనేక మందికి లబ్ధి జరిగింది అని కౌశిక్‌రెడ్డి తెలిపారు.

**దళితబంధు విడుదల చేయాలని పొన్నం**
ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు దళితులు వినతిపత్రం ఇచ్చారు. కేసీఆర్ పథకాలు వేయము ఇవ్వమని మంత్రులు అంటున్నారు. దళితబంధు అడిగితే ఎఫ్ఐఆర్ బుక్ చేశారు. దళిత మహిళలపై కేసులు పెట్టారు.

**దళితులను ఇబ్బంది పెడుతున్న హుజూరాబాద్ ఏసీపీ**
హుజూరాబాద్ ఏసీపీ చిట్టా మొత్తం నా దగ్గర ఉంది. పోలీసుల బెదిరింపులకు వేయము భయపడం. మేమురాష్ట్ర,జాతీయఎస్సీ కమీషన్ ను కలుస్తాం.హుజూరాబాద్ నియోజ కవర్గంలో దళితులపై నమోదైన కేసులపై దళిత సంఘాలు స్పందించాలి. స్థానిక ఏసీపీ, సీఐలపై ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాము. హుజూరాబాద్ నియోజకవర్గంలో దళితబంధు ఇచ్చే వరకు నేను పోరాటం చేస్తాను అని పాడి కౌశిక్ రెడ్డి తేల్చిచెప్పారు.

# ఎన్ని రోజులు ఈ నిర్బంధాలు..

**మొదటిపేజీ తరువాయి..**
సూచనలు ఇవ్వడానికే మా బృందాలు పర్యటిస్తున్నాయి. గురుకులాల్లో అన్నీ బాగుంటే రేవంత్ ఈ పర్యటనలు ఎందుకు అడ్డుకుంటున్నారు? విద్యార్థులను కలిసేందుకు వెళ్లిన మా వాళ్ళను రేవంత్ రెడ్డి ఆపుతున్నారు. విద్యార్థులే రోడ్ల మీదకు వస్తున్నరు. ఎంత మందిని అడ్డుకుంటావు? మేము అక్కడికి ధర్నాలు చేయడానికో, తరగతుల బహిష్కరణకో వెళ్లడం లేదు. స్కూల్ పిల్లలకు అన్నం కూడా సరిగా పెట్టలేని దద్దమ్మ ప్రభుత్వం ఇది అని జగదీశ్ రెడ్డి ధ్వజమెత్తారు.

**బీఆర్ఎస్ కుట్ర అనడానికి సిగ్గుండాలి.**
గురుకులాల్లో విషాహారానికి బీఆర్ఎస్ కుట్ర అనడానికి సిగ్గుండాలి. పాలన చేతకాకనే బీఆర్ఎస్‌పై నిస్సిగ్గుగా విమర్శలు చేస్తున్నారు. వివిధ శాఖలకు మంత్రులు లేకపోవడం కూడా ప్రభుత్వ వైఫల్యాలకు ప్రధాన కారణం. విద్యా శాఖకు మంత్రి లేకపోవడం ఏంటి? విద్యా శాఖ కీలకమైందన్న సోయి ఈ ప్రభుత్వానికి లేదు. విద్యా శాఖ మంత్రిగా ముఖ్యమంత్రే ఉండటం దుర్మార్గం. సీఎంకు మంత్రివర్గ విస్తరణ చేసే దమ్ము లేదు. కనీసం వేరే మంత్రులకు విద్యా శాఖ అప్పగించాలన్న ఇంగితం సీఎంకు లేదు. కనీసం కోదండరాంకైనా సీఎం విద్యా శాఖను కేటాయించాలి. ఇప్పటికైనా సీఎం రేవంత్ సోయి తెచ్చుకుని పాలన చేయాలని ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సూచించారు.

## ఈ నెలలో 2 లక్షల ఉద్యోగాలు

**మొదటిపేజీ తరువాయి..**
సంతోషకరం అని పేర్కొన్నారు. తెలుగు విద్యార్థుల చిత్ర లేఖనం చూశాం వారి నైపుణ్యం అమెరికా, మలేషియాలో కూడా కనిపిస్తుందన్నారు. ఓ పక్కన గత డిసెంబర్ ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. కాగా, మన సంస్కృతి, సాంప్రదాయాలు అలవాటు చేసుకోవాలనే ఉద్దేశ్యంతో విశ్వ విద్యాలయం స్థాపించబడిందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఉపాధి అవకాశాలు కల్పించే ఆలోచన చేయాలని కోరారు.. ప్రతి నెల ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంది.. ఈ నెలలో రెండు లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. ఇతర కార్పొరేషన్ రంగాల్లో కాంపిట్యూటివ్ పరీక్షలు నిర్వించి ఖాళీలు భర్తీ చేస్తున్నాం.. పరిశ్రమలు తీసుకొచ్చి నిరుద్యోగులకు అవకాశం కల్పించాలని మా ప్రభుత్వం ఆరాట పడుతుంది. రాబోయే కాలంలో నిరుద్యోగులకు ఉద్యోగా అవకాశం కల్పించే విధంగా ముందుకు వెళున్నాం. మాది మాటలు చెప్పే ప్రభుత్వం కాదు. 100 కంప్యూటర్లు అతి త్వరలో కేటాయిస్తాం. ఆర్టి ఫిషియల్ రంగంలో యువ విద్యార్థులు నైపుణ్యం పెంపొందించే దిశగా ముందుకు పోవాలి. విశ్వవిద్యాలయం అభివృద్ధికి కోటి రూపాయలు చెక్కును అందించిన పద్మ భూషణ్ డాక్టర్ వరప్రాద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు ఐటీమంత్రి శ్రీధర్ బాబు.

## మృతదేహాలను వారి బంధువులకు చూపండి : హైకోర్టు

**మొదటిపేజీ తరువాయి..**
కస్టడీలోకి తీసుకున్నారని తెలిపారు. ఆ తర్వాత చిత్రహింసలకు గురిచేసే కాల్చి చంపారన్నారు న్యాయవాది. మావోయిస్టుల మృతదేహాలపై తీవ్ర గాయాలున్నాయన్న న్యాయవాది మృతదేహాలను కనీసం కుటుంబ సభ్యులకు చూపించకుండా పోస్టు మార్టం కోసం తరలించారన్నారు. ఎన్‌హెచ్ఆర్‌సీ నిబంధనలకు విరుద్ధంగా పోలీసులు వ్యవహరించారన్నారు. దీనిపై ప్రభుత్వ న్యాయవాది తన వాదన వినిపిస్తూ,అడవిలో పోలీసుల భద్రత దృష్ట్యా మృతదేహాలను వెంటనే ములుగు ఆస్పత్రికి తరలించామన్నారు. కాకతీయ మెడికల్ కళాశాలకు చెందిన వైద్య నిపుణుల ఆధ్వర్యం లో పోస్టుమార్టంనిర్వహించారన్నారు ఈ ప్రక్రియను మొత్తం వీడియో తీశారని కోర్టుకు దృష్టికి తెచ్చారు. ఇరువైపుల వాదనలను విన్న న్యాయస్థానం ఐతే మృతదేహాలను రేపటి వరకు మార్చురీలో భద్రపర్చి ఉంచాలని పోలీసులకు ఆదేశం ఇచ్చింది. మృతదేహాలను కుటుంబ సభ్యులకు బంధువులకు చూపించాలని పేర్కొన్న కోర్టు తదుపరి విచారణ రేపటికి వాయిదా వేసింది.

# ఒకేసారి ఎస్సై ఆత్మహత్య, మహిళా కానిస్టేబుల్ హత్య

- తెలంగాణ పోలీస్ శాఖలో కలకలం
- ఎన్‌కౌంటర్ ఏమైనా ఎస్సై ఆత్మహత్యకు కారణమా?
- ఎన్‌కౌంటర్ జరిగిన రాత్రే ఎస్సై హరీష్ సూసైడ్
- హైదరాబాద్ హయత్‌నగర్‌లో మహిళా పీసీ హత్య







**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
ఒకే రోజు ఓ ఎస్సై, ఓ మహిళా కానిస్టేబుల్ ప్రాణాలు కోల్పోవడం రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తోంది. ఇందులో ఒకరిది ఆత్మహత్య కాగా మరొకరిది హత్య. ఇద్దరు పోలీసుల మృతి వేరువేరు ఘటనలే అయినా ప్రజలను రక్షించాల్సిన ఖాకీలు ఇలా ప్రాణాలు కోల్పోవడం ఆందో ళన కలిగిస్తోంది. అసలు తెలంగాణ హోంశాఖలో ఏం జరుగుతోంది? అనే అనుమానాలు కలుగుతున్నాయి. నిన్న(ఆదివారం) ములుగు జిల్లా వాజేడు ఎస్సై రుద్రారపు హరీష్ సర్వీస్ రివాల్వర్ తో కాల్చుకుని ఆత్మహత్య చేసు కున్నాడు. రాత్రి ఆత్మహత్యకు పాల్పడగా ఉదయం వెలుగు లోకి వచ్చింది. ఇదే సమయంలో హైదరాబాద్‌లో మరో దారుణం చోటుచేసుకుంది. ఉదయ విధులకు వెళుతున్న ఓ మహిళా కానిస్టేబుల్ ను నడి రోడ్డుపై నరికిచంపారకు. సొంత సోదరుడే ఈ దారుణానికి పాల్పడ్డాడు. ఇలా ఒకే రోజు ఇద్దరు పోలీసులు మృతి చెందిన ఘటనలు వెలుగు చూడటం కలకలం రేపుతోంది. ఒకే రోజు ఇద్దరు పోలీ సుల మృతి తెలంగాణలో సంచలనంగా మారింది. పోలీస్ శాఖలో ఈ మరణాలు విషాదాన్ని నింపడమే కాదు పలు అనుమానాలకు తావిస్తున్నాయి. తెలంగాణ పోలీస్ శాఖలో కలకలం రేగింది. ఒకే రోజు ఓ ఎస్సై, ఓ మహిళా కానిస్టే బుల్ ప్రాణాలు కోల్పోవడం రాష్ట్రంలో సంచలనం సృష్టి స్తోంది. ఇందులో ఒకరిది ఆత్మహత్య కాగా మరొకరిది హత్య. ఇద్దరు పోలీసుల మృతి వేరువేరు ఘటనలే అయినా ప్రజలను రక్షించాల్సిన ఖాకీలు ఇలా ప్రాణాలు కోల్పోవడం ఆందోళన కలిగిస్తోంది. అసలు తెలంగాణ హోంశాఖలో ఏం జరుగుతోంది? అనే అనుమానాలు కలుగుతున్నాయి.
నిన్న(ఆదివారం) ములుగు జిల్లా వాజేడు ఎస్సై రుద్రారపు హరీష్ సర్వీస్ రివాల్వర్ తో కాల్చుకుని ఆత్మహత్య చేసు కున్నాడు. రాత్రి ఆత్మహత్యకు పాల్పడగా ఉదయం వెలుగు లోకి వచ్చింది. ఇదే సమయంలో హైదరాబాద్ లో మరో దారుణం చోటుచేసుకుంది. ఉదయ విధులకు వెళుతున్న ఓ మహిళా కానిస్టేబుల్ ను నడి రోడ్డుపై నరికిచంపారకు. సొంత సోదరుడే ఈ దారుణానికి పాల్పడ్డాడు.ఇలా ఒకే రోజు ఇద్దరు పోలీసులు మృతి చెందిన ఘటనలు వెలు గుచూడటం కలకలం రేపుతోంది.ఎన్‌కౌంటర్ జరిగిన రాత్రే ఎస్సై హరీష్ సూసైడ్ ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం చెల్పాక అటవీప్రాంతం ఆదివారం తెల్లవారుజామున తుపాకుల మోతతో మారుమోగింది. గ్రేహౌండ్స్ పోలీసులు, మావోయిస్టుల కు మధ్య జరిగిన కాల్పుల్లో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. మృతులంతా మావోయిస్టులే. ఈ ఎన్‌కౌంటర్ జరిగిన రాత్రే అదే ములుగు జిల్లాలో ఎస్సై హరీష్ సూసైడ్ చేసుకోవడం కలకలం రేపుతోంది. ఆదివారం ఉదయం ఎన్‌కౌంటర్ వార్త బయటకువచ్చిన తర్వాత వాజేడు పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా పనిచేస్తున్న రుద్రారపు హరీష్ విధులకు హాజరయ్యేందుకు బయలుదేరాడు. పోలీస్ స్టేషన్‌కు వెళుతున్నా నని చెప్పి ఇంట్లోంచి బయటకు వచ్చిన ఆయన నేరుగా పూసూరు గోదావరి బ్రిడ్జి సమీపంలో ఫెరిడో రిసార్ట్‌కు వెళ్ళాడు. అక్కడ ఓ రూం తీసుకున్నాడు. ఆదివారం ఉద యం రూంలోకి వెళ్లిన ఎస్సై ఇవాళ ఉదయం వరకు బయ టకు రాలేదు. దీంతో అనుమానం వచ్చిన రిసార్ట్ సిబ్బంది వెళ్లిచూడగా ఆయన విగతజీవిగా రక్తపుమడుగులో పడివు న్నాడు. వెంటనే రిసార్ట్ నిర్వాహకులు పోలీసులకు సమాచారం అందించగా వారు అక్కడికి చేరుకున్నారు. రాత్రే సర్వీ స్ రివాల్వర్‌తో కాల్చుకుని మృతిచెందినట్లు పోలీసులు గుర్తించారు. అతడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా హాస్పిటల్ కు తరలించారు. హరీష్ మృతివార్త తెలిసి కుటుంబ సభ్యులు కన్నీరమున్నీరుగా విలపిస్తున్నారు.

**ఎన్‌కౌంటర్ ఏమైనా కారణమా?**
అయితే ఎన్ కౌంటర్ జరిగిన రోజే ఎస్సై సూసైడ్ పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ మావోయిస్టుల ఎన్ కౌంటర్ ఏమైనా ఎస్సై ఆత్మహత్యకు కారణమా? అన్న అనుమానం కలుగుతోంది. పోలీసులు మాత్రం వ్యక్తిగత కారణాలతోనే హరీష్ ఆత్మహత్య చేసుకున్నాడని ప్రాథమికంగా నిర్ధారించారు. ప్రస్తుతం ఎస్సై సూసైడ్ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది.

**హయత్‌నగర్‌లో మహిళా కానిస్టేబుల్ హత్య**
వాజేడు ఎస్సై హరీష్ ఆత్మహత్య బైటపడ్డ ఇదేరోజు మరో మహిళా కానిస్టేబుల్ కూడా ప్రాణాలు కోల్పోయింది. సొంత తమ్ముడే అక్కను అతి దారుణంగా హత మార్చాడు. ఇది పరువు హత్యగా తెలుస్తోంది. హైదరాబాద్ పరధిలోని హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో నాగమణి కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తోంది. రోజువారి విధుల్లో భాగంగా సోమ వారం ఉదయం ఇంట్లోంచి టూవీలర్ పై పోలీస్ స్టేషన్ కు బయలుదేరింది. అయితే ఆమెకోసం మార్గమధ్య ఎండ్ల గూడ రహదారిపై కాపుకాసిన సోదరుడు పరమేశ్ కారుతో వేగంగా దూసుకొచ్చి టూవీలర్ ను ఢీకొట్టాడు దీంతో నాగమణి ఎగిరి రోడ్డుపై పడిపోగా గాయపడివున్న ఆమెపై ఆ కసాయి సోదరుడు ఏమాత్రం కనికరం చూపలేదు. అమెను కత్తితో విచక్షణారహితంగా పొడవడంతో అక్కడిక క్కడే ప్రాణాలు విడిచింది. నాగమణి హత్యకు కులాంతర వివాహమే కారణంగా తెలుస్తోంది. 15 రోజులక్రితమే ఈమె ఇంట్లో వాళ్లకు ఇష్టం లేకపోయినా ప్రేమించిన వ్యక్తిని పెళ్లాడింది. దీంతో ఆమెపై కక్ష పెంచుకున్న తమ్ముడు పరమేశ్ ఇవాళ దారుణంగా హతమార్చాడు. ప్రస్తుతం నిందితుడు పోలీసుల అదుపులో వున్నాడు. అతడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

**తెలంగాణ పోలీస్ శాఖలో ఏం జరుగుతోంది?**
ఒకేరోజు ఇద్దరు పోలీసుల మృతితో తెలంగాణ హోంశాఖలో కలకలం రేగింది. రక్షణ కల్పించాల్సిన పోలీసులే ఇలా ప్రాణాలు కోల్పోతుంటే ఎలాగని సామాన్యులు ఆందోళనకు గురవుతున్నారు. ఎస్సై ఆత్మహత్యకు గల కారణమేంటో తెలియజేయాలని...కానిస్టేబుల్ ను హతమార్చిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు. ఇకపై ఇలాంటి ఘటనలు జరక్కుండా హోంశాఖ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఆ మాట చెబితే వినలేదు

- అందుకే మావోయిస్టుల ఎన్‌కౌంటర్
- లొంగిపోవాలని పలుసార్లు హెచ్చరికలు
- ములుగు జిల్లా ఎన్‌కౌంటర్‌పై ఎస్పీ శబరీష్ క్లారిటీ
- వాజేడులో ఇద్దరు అమాయకులను మావోయిస్టులు చంపారు
- ఎదురుకాల్పుల్లో ఏడుగురు చనిపోయినట్లు గుర్తించాం
- 8 మంది మావోయిస్టులు పారిపోయినట్లు సమాచారం.
- నక్సల్స్ మృతదేహాలను వారి బంధువులకు చూపండి : హైకోర్టు
- మృతదేహాల్ని రేపటివరకు మార్చురీ లో భద్రపరచాలని ఆదేశం





**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలంలోని చల్పాక అటవీ ప్రాంతంలో జరిగిన పోలీసులు జరిపిన ఎన్ కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందిన విషయం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. కమ్యూనిస్ట్ నాయకుల నుంచి తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మావోయిస్టులపేరుతో అమాయకుల్ని పొట్టనబెట్టుకున్నారంటూ కీలక ఆరోపణలు చేస్తున్నారు. ఈ క్రమంలో ములుగు ఎన్ కౌంటర్‌పై ఆ జిల్లా ఎస్పీ శబరీష్ క్లారిటీ ఇచ్చారు. వాజేడులో ఇద్దరు అమాయకులను మావోయిస్టులు చంపారని ఎస్పీ శబరీష్ తెలిపారు. ఇలాంటి ఘటనలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా పెట్రోలింగ్ పెంచామని చెప్పుకొచ్చారు. ఆదివారం (డిసెంబర్ 1న) ఉదయం 6 గంటలకు పెట్రోలింగ్ టీమ్‌కు 10 నుంచి 15 మంది మావోయిస్టులు కనిపించారు. పోలీసులను చూసిన వెంటనే మావో యిస్టులు కాల్పులు జరపటం మొదలుపెట్టారు. అప్పటికీ ఎదురు కాల్పులు జరపకుండా లొంగిపోవాలంటూ పలుసార్లు హెచ్చరించామని అయినప్పటికీ వాళ్లు మాత్రం కాల్పులు ఆపలేదని ఎస్పీ తెలిపారు. దీంతో చేసేదేమీ లేక ఆత్మరక్షణ కోసం ఎదురు కాల్పులు జరపాల్సి వచ్చిందన్నారు. కాల్పుల అనంతరం సెర్చ్ చేయగా ఏడుగురు చనిపోయినట్లు గుర్తించామన్నారు. మరో ఎనిమిది మంది మావోయిస్టులు పారిపోయినట్టు తెలుస్తోందన్నారు. మావోయిస్టులు అడవులను వదిలి జనజీవన స్రవంతిలో కలవాలని ఎస్పీ శబరీష్ పిలుపునిచ్చారు.ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు కీలక నేతలు మరణించినట్టు తెలుస్తోంది. ఇల్లందు, నర్సంపేట ఏరియా కమిటీ కార్యదర్శి భద్రు అలియాస్ పాపన్నతో పాటు అతని దళ సభ్యులు మరణించినట్లు సమాచారం. మృతుల్లో కురుసం మంగు అలియాస్ భద్రు అలియాస్ పాపన్న(35), ముస్సకి దేవల్ అలియాస్ కరుణాకర్ (22), ముస్సకి జమున (23), మల్లయ్య అలియాస్ మధు (43), జైసింగ్ (25), కామేశ్ (23), కిశోర్ (22) ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఈ ఎన్ కౌంటర్ నేపథ్యం లో ములుగు జిల్లాలో పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. కొందరు మావోయిస్టులు పారిపోయారన్న అనుమానంతో అడవులు, పరిసర గ్రామాలను జల్లెడ పడుతున్నారు. అనుమానం వచ్చిన వారిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. భారీ ఎన్ కౌంటర్ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా ఏజెన్సీ ఏరియాలో పెద్ద ఎత్తున బలగాలను మోహరించారు.


# మన్యంలో భయంభయం

**మొదటిపేజీ తరువాయి..**
అటవీ ప్రాంతంలో సంచరిస్తున్నారనే సమాచారం మేరకు గొత్తికోయగూడేలపై పోలీసులు నిఘా వేశారు. గత నెల 21న రాత్రి వాజేడు మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శి ఉయిక రమేశ్, ఉయిక అర్జున్‌ను ఇన్‌ఫార్మర్ నెపంతో మావోయిస్టులు హత్య చేసి పోలీసులకు సవాల్ విసిరారు. ఇది కాస్త మండల కేంద్రంలోనే జరగడంతో పోలీసులు దీనిని సీరియస్‌గా తీసుకున్నట్లు తెలుస్తున్నది.

**ఈ నెల 2 నుంచి పీఎల్‌జీఏ ఉత్సవాలు**
ఇదిలా ఉండగా ఈ నెల 2 నుంచి మావోయిస్టులు పీఎల్‌జీఏ వారోత్సవాలు నిర్వహించనున్నారు. ఇక ప్రభుత్వం కూడా ప్రజా పాలన విజయోత్సవ వేడుకలకు శ్రీకారం చుట్టింది. వారోత్సవాల ప్రారంభానికి ఒకరోజు ముందే భారీ ఎన్‌కౌంటర్ జరగడంతో ఏటూరునాగారం అటవీ ప్రాంతంలో అలజడి చెలరేగింది. ఎప్పుడు ఏం జరుగుతుందోనని గిరిజనం భయాందోళన చెందుతున్నారు. ఈ ఎన్‌కౌంటర్‌లోనర్సంపేట-ఇల్లందు ఏరియా దళ కమాండర్ కుర్సం మంగు అలియాస్ భద్రు అలియాస్ పాపన్న (35), డివిజన్ కమిటీ సభ్యుడు ఎగలోపు మల్లయ్య అలియాస్ మధు (43), ఏరియా కమిటీ సభ్యుడు ముసకి దేవ ల్ అలియాస్ కరుణాకర్ (22) మృతిచెందినట్లు గుర్తించామని ములుగు ఎస్పీ శబరీష్ తెలిపారు. మరో ముగ్గరిని గుర్తించాల్సి ఉందన్నారు. మృతు ల్లో ఒకరైన భద్రుపై ప్రభుత్వం రూ. 20 లక్షల రివార్డును ప్రకటించిన విషయం తెలిసిందే. మృతుల్లో ఆరుగురు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారు కాగా, ఎగలోపు మల్లయ్య అలియాస్ మధు పెద్దపల్లి జిల్లాకు చెందినవాడు గా తెలుస్తున్నది. పక్కా సమాచారం తోనే ఎన్‌కౌంటర్ జరిగినట్లు తెలుస్తున్నది. శనివారం రాత్రి రెండు లారీల్లో పోలీసులు చెల్పాక వచ్చినట్లు సమాచారం. ఒక్కసారిగా మావోయిస్టుల డెన్ పై కాల్పులు జరపడంతో వారు తప్పించుకునేందుకు ప్రయత్నం చేసినట్లు అర కిలోమీటర్ వరకు పడిఉన్న మృతదేహాలను చూస్తే తెలుస్తున్నదని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

# మరో ఇంటర్ విద్యార్థి బలి

- నారాయణ కాలేజీలో ఘటన
- కాలేజీ యాజమాన్యం వేధింపులు?
- కాలేజీ వద్ద పోలీసు బందోబస్తు





**రంగారెడ్డి జిల్లాప్రతినిధి - నీలగిరివార్త :**
కళాశాల యాజమాన్యం వేధింపులతో మరో ఇంటర్ విద్యార్థి బలయ్యాడు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ లోని నారాయణ కళాశాలలో సోమవారం సాయంత్రం ఇంటర్ విద్యార్థి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కళాశాల సమీపంలోని ఓ ప్రైవేటు నర్సింగ్ హోమ్ తరలించగా విద్యార్థి అప్పటికే మృతి చెందాడని చెప్పడంతో విషయం వెలుగులోకి రాకుండా యాజమాన్యం చాకచక్యం గా విద్యార్థి మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలిం చినట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుతున్న బానోత్ తనుష్ నాయక్ (16) అలియాస్ టింకు సోమవారం సాయంత్రం 4.30 గంటల ప్రాంతంలో బాత్రూంకని వెళ్లి బయటికి రావడం ఆలస్యంకావడంతో తోటి విద్యార్థులు గమనించి వెళ్లి చూడగా టింకు ఉరివేసుకొని ఉన్నట్లు సమాచారం. ఈ విషయం తెలుసుకున్న యాజమాన్యం హుటా హుటిన విద్యార్థిని సమీప ప్రైవేటుఆసుపత్రికి తరలించారు. అప్పటికే విద్యార్థి మృతిచెందాడని తెలియడంతోవిద్యార్థి బంధువులకు, తల్లిదండ్రు లకు సమాచారం అందించారు. విద్యార్థి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.ఐతే యాజమాన్యం వేధింపుల కారణంగానే తమ కుమారుడు చనిపోయాడని తల్లిదండ్రులు బంధువులు ఆరోపిస్తున్నారు. కళాశాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా ముందస్తుగా భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయించారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే పైసా వసూల్

**మొదటిపేజీ తరువాయి..**
విద్య బోధించే బోధకులు పైసా వసూల్ కార్యక్రమానికి నాంది పలికారు. వివరాల్లోకెళ్తే ప్రకాశంజిల్లా పరిధిలో గల చీమకుర్తి మండలం దేవరపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ఓ ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ అనుమతులు లేకుండా ఓ ప్రైవేటు పిక్నిక్ కార్యక్రమం పేరుతో ఒక్కొక్క విద్యార్థిని తల్లిదండ్రుల నుండి సుమారుగా 1000 చొప్పున 150 మంది విద్యార్థుల తల్లిదండ్రుల నుండి సుమారుగా ఒక లక్ష 50 వేల రూపాయలను వసూలు చేసుకున్న వైనంపై సోమవారం కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దాసరి రవి రిటర్న్‌గా ఫిర్యాదు చేయడం జరిగింది. అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో కొందరు ప్రభుత్వ ఉపాధ్యాయులు చేస్తున్నటు వంటి అసాంఘిక కార్యక్రమాలకు,పైసా వసూల్, విద్యాహక్కు చట్టానికి తూట్లు పొడుస్తూ నిత్యం వారు చేస్తున్న తప్పిదాలపై డేగ కన్నుతో వీక్షించి,తగు చర్యలు తీసుకోవాల్సినటువంటి జిల్లా విద్యా శాఖ అధికారులు కొందరు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల కమిటీలు ఇచ్చేటు వంటి నెలవారి లంచాల మత్తులో నిద్ర వస్థలో ఉందంటూ ఆయన తన ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు విద్యాసంస్థలలో ఎక్కడ కూడా ప్రభుత్వ నియమ, నిర్బంధనలు అమలవుతున్న ఆనవాళ్లు కూడా కనిపించడం లేదన్నారు. జిల్లాలో ఏళ్ల తరబడి కొందరు మండల విద్యాశాఖ అధి కారులు రాజకీయ ఉద్యోగాలు చేస్తున్నా రంటే విద్య హక్కు చట్టం ఏ స్థాయి లో దిగజారిపోతుందో ఇట్టే అర్థం చేసుకోవచ్చున్నారు.

## తెలంగాణలో ఘోర దుర్ఘటన

**మొదటిపేజీ తరువాయి..**



ఇరుక్కుపోయాడు. ప్రమాదానికి కారణాలు తెలియలేదు. హైదరాబాద్-బీజాపూర్ హైవేపై ఈ ఘటన జరిగింది. వ్యాపారులపైకి దూసుకెళ్లి చెట్టును ఢీకొన్న తర్వాత లారీ ఆగిపోగా డ్రైవర్ మాత్రం క్యాబిన్‌లో ఇరుక్కుపోయాడు. లారీ వేగంగా వచ్చి ఢీకొట్టడంతో ఆ చెట్టు కూడా నేలకూలింది. ప్రమాద సమయంలో సుమారు 50 మంది వ్యాపారులు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే లారీ వేగంగా రావడం గమనించిన కొందరు పరుగులు తీసి ప్రాణాలు కాపాడుకున్నారు. మృతుల వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటన స్థానికులను దిగ్భ్రాంతికి గురి చేసింది. అయితే ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపడుతున్నారు.

## తిమ్మాపూర్‌లో కోకాకోలా కంపెనీ

**మొదటిపేజీ తరువాయి..**
కొండా సురేఖ ఉన్నారు. సీఎం పర్యటన సందర్భంగా కంపెనీ లోకి కాంగ్రెస్ నేత నర్సారెడ్డిని పోలీసులు అనుమతించకపోవడంతో కార్యకర్తలు ఆందోళనకు దిగడంతో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. కంపెనీ గేటు ధ్వంసం చేసి కార్యకర్తలు లోపలికి దూసుచ్చినట్లు సమాచారం.

## సరికొత్తగా తెలంగాణ తల్లి విగ్రహం

**మొదటిపేజీ తరువాయి..**
తేదీ వరకు ఉత్సవాలు కొనసాగనున్నాయి.డిసెంబరు 9వ తేదీన కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు. సోనియా గాంధీ జన్మదినంతో పాటు ప్రజా పాలన ఏడాది విజయోత్సవాలను ఘనంగా నిర్వహించేలా రేవంత్ రెడ్డి సర్కార్ ప్లాన్ చేసింది.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు మంగళవారం 3 -12-2024





## నల్లమల ఘాట్ రోడ్లో ఇదే ఎదురుగా ఢీకొన్న టెంపో ట్రావెల్ ఆర్టిసి బస్సు





పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 2.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, చింతల గ్రామం సమీపంలో మూలమలుపు వద్ద నరసరావుపేట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు టెంపో ట్రావెల్స్ ఎదురెదురుగా సోమవారం ఢీకొన్నాయి. అదృష్టవశాత్తుగా, ఈ ప్రమాదంలో ప్రయాణికు లు ఎవరు గాయపడలేదు. కొంతమేరకు ట్రాఫిక్ స్తంభించడంతో ,, ప్రయాణికులు టెంపో ట్రావెల్స్ మినీ బస్సును పక్కకు తీయడంతో ట్రాఫిక్కు ఎలాంటి అంతరాయము కలగ కుండ యధావిధిగా వాహనాలు రాకపోకలు సాగిపోయాయి.

## ఆదోని సబ్ కలెక్టర్ కాంట్రాక్ట్ పై చర్యలు తీసుకోవాలని వినతి: ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండుపోగుల నేపాల్



మంత్రాలయం నీలగిరి వార్త (2 డిసెంబర్)

చిలకలడోణ గ్రామంలో సీసీ రోడ్డు కాంట్రాక్టు యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుల గుండుపోగుల రంగన్న అలియాస్ నేపాల్, ఆదోని సబ్ కలెక్టర్ ఫిర్యాదు చేశారు. సీసీ రోడ్లు పూర్తి చేయకుండగా సగం వేసి సగం మధ్యలో వదిలేయడం ఏమిటని ప్రశ్నిస్తే నీవు ఎవరికీ చెప్పుకుంటావో చెప్పుకుపో మేము వేశేది ఇంతే అంటూ సమాధానం దాటి వేస్తున్నాడు అందువలన ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్ ఫిర్యాదు చేయడం జరిగింది. చిలకలడోణ గ్రామంలో సీసీ రోడ్డు కాంట్రాక్టు యాజమాన్యం బిల్లును తక్షణమే నిలిపివేయాలని అలాగే వారి లైసెన్స్ రద్దు చేసి వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోని సబ్ కలెక్టర్ విన్నవించుకోవడం జరిగింది. చిలకలడోన గ్రామంలో ఉండే మూడు సీసీ రోడ్లు పెండింగ్లో ఉన్నాయి, వాటిని కూడా పూర్తి చెయ్యాలని వివరించండం జరిగింది. చిలకలడోణ గ్రామంలో సీసీ రోడ్లు లేనందువలన నానా అవస్థలు పడుతూన్నారు మరియు వర్ష కాలంలో నీరు చేరి మురికి గుంతగ మారి అక్కడవుండే ప్రజలు అనారోగ్య పలువుతున్నారు, అక్కడ సీసీ రోడ్డు నాణ్యత లేని ఫిట్నెస్ లేని రోడ్డును ఫిట్నెస్ అధికారి పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.

## టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు

**వైసీపీకి షాక్ల మీద షాకులు**

**ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సమక్షంలో టిడిపిలోకి చేరిన పెద్దకటికే వ్యాపారస్తులు**



ఎమ్మిగనూరు నీలిగిరి వార్త (2 డిసెంబర్)

ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన పెద్దకటికే వ్యాపారస్తులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. టీడీపీ నాయకులు బందే నావాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సమక్షంలో పెద్దకటికే వ్యాపారస్తులు ఇబ్రహీం, బందే నావాజ్, రహంతుల్లా, ఇలియాస్, జాకీర్, సత్తార్ లతో పాటు వారి అనుచరులు దాదాపు 100 కుటుంబాలు టిడిపిలో చేరారు. పెద్ద కటిక వీధి నుంచి భారీ ర్యాలీగా వచ్చారు. ముందుగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పెద్దకటికే వ్యాపారస్తులు భారీ గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ముందుగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. ఎవరు ఎలాంటి బెదిరింపులు ప్రలోభాలు పెట్టలేదని తాము స్వచ్ఛందంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు పెద్దకటికే వ్యాపారస్తులు తెలిపారు. పట్టణ అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి తాము మద్దతుగా నిలిచేందుకు పార్టీలో చేరినట్లు వారు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలు ఎన్నికల ముందు ఉంటాయి ఇప్పుడు రాజకీయాలు చేయాల్సిన అవసరం ఎవరికి లేదన్నారు. పార్టీ బలోపేతానికి అభివృద్ధికి సహకరించినందుకు పెద్దకటికే వ్యాపారస్తులు పార్టీలోకి వస్తున్నారని, ఎవరిని బెదిరించి పార్టీలోకి తీసుకోవాల్సిన అవసరం లేదన్నారు. కొందరు వైసీపీ నాయకులు అసత్య ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు. పెద్దకటికే వారికి స్లాట్ హౌస్ 2014లో మంజూరు చేయించడం జరిగిందని, దాన్ని వైసిపి పట్టించుకోకుండా గాలికి వదిలేసిందన్నారు. గతంలో మంజూరు చేసిన పనులు సక్రమంగా చేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. ఈరోజు అభివృద్ధికి సహకరించి పార్టీలో వస్తున్నారని ఇందుకు కొంతమంది అనవసర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో నా తండ్రి బివి మోహన్ రెడ్డి వీరికి అనుబంధం ఉందని కొత్త ఎవరు కాదన్నారు. పదవులకు ఆశించి ఎవరు పార్టీలోకి రావడంలేదని పార్టీ బలోపేతం కోసం ముందుకు వస్తున్నారు. స్వేచ్ఛగా వ్యాపారస్తులు వ్యాపారం చేసుకోవాలని, చేపట్టబోయే శాశ్వత పనులు ద్వారా శాశ్వతంగా నిలుస్తాయన్నారు. పార్టీలో చేరిన వారు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదానం

పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 2.

ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలం, మండల కేంద్రమైన పెద్ద దోర్నాలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో 41 రోజు పాటు అన్నదాన కార్యక్రమాన్ని దోర్నాల ఫారెస్ట్ రేంజ్ అధికారి జీవన్ కుమార్, దోర్నాల మేజర్ పంచాయితీ కార్యదర్శి శివ కోటేశ్వరావు లు ప్రారంభించారు. నియమ నిష్ఠలతో, అయ్యప్ప స్వామి దీక్ష చేపట్టి, అయ్యప్ప స్వాముల తో పాటు ఇతర ప్రాంతాల నుండి శ్రీశైల క్షేత్రానికి వెళ్లే అయ్యప్ప స్వాములకు, భక్తులకు, భవాని స్వాముల సౌకర్యార్థం ప్రతి సంవత్సరం డిసెంబర్ ఒకటో తేదీ నుండి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తుంటారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని భక్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ సభ్యులు అన్నారు. అనంతరము అయ్యప్ప స్వాములు, ఫారెస్ట్ రేంజ్ అధికారి జీవన్ కుమార్, మేజర్ పంచాయతీ కార్యదర్శి శివ కోటేశ్వరరావు అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బొగ్గరపు. మణికంఠ చంద్ర శేఖర్, గురు స్వాములు సాంబశివరావుస్వామి,పండు స్వామి,కార్యవర్గ సభ్యులు రావి క్రింది. రామారావు, గురిజేపల్లి. శ్రీనివాసచారి, బండారు.సుబ్బ నారాయణ, తిరుమలరెడ్డి. జగదీశ్వర్ రెడ్డి స్వామి,కానిస్టేబుల్ మోహన్,వేణుగోపాల్ రెడ్డి స్వామి,అంజి స్వామి, బొగ్గర. రమేష్ , అల్లు రమణారెడ్డి, అల్లూరి రెడ్డి, నారాయణస్వామి, అయ్యప్ప స్వామి దేవాలయ పూజారి మణికంఠ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే " పైసా వసూల్ " : దాసరి రవి

**ప్రభుత్వ పాఠశాల అంటేనే నేటి సర్కార్ కు చులకనెందుకు..?**

**నిద్రవస్థలో ప్రకాశంజిల్లా విద్యాశాఖ అధికారులు : యూత్ కాంగ్రెస్ నేత దాసరి రవి**

**ఏసీ రూములకే పరిమితమైన జిల్లా విద్యాశాఖ..?**

**తూతూ మంత్రంగా..తనిఖీల నివేదికలు..?**

**ఏళ్ల తరబడి స్థానచలనం లేని కొందరు రాజకీయ ఉద్యోగులు..?**

**దోమల వలె విద్యార్థుల రక్తం తాగుతున్న ప్రైవేటు స్కూల్లో యాజమాన్యం..?**

**జిల్లాలో ఎక్కడ కనిపించని విద్య హక్కు చట్టం ఆనవాళ్లు..?**





బ్యూరో ఇన్చార్జి(కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త

విద్య అనేది వ్యక్తి ప్రగతికే కాదు,మొత్తం జాతి నిర్మాణానికి,పురోగతికి కూడా ప్రాథమిక విద్య పునాది వంటిది. ప్రాథమిక విద్యను నేర్చుకునే పిల్లలను మరింతమందిని చేర్చుకోవడంలో, వారు మధ్యలో మానకుండా కొనసాగేలా చూడడంలో,హాజరు శాతాన్ని మెరుగుపరచడంలో,దేశ జనాభాలో దాదాపుగా మూడింట రెండువంతులమందికి అక్షరాస్యతను విస్తరించడంలో ఇటీవలి సంవత్సరాలలో ఇండియా ఎంతో ప్రగతి సాధించింది. ఇండియా ఆర్థిక ప్రగతికి ఒక ప్రధాన సాధనంగా మనదేశంలో విద్యా వ్యవస్థ మెరుగుదలను తరచు ప్రస్తావించడం కూడా జరుగుతున్నది. అయితే, అదే సమయంలో,మనదేశంలో ప్రాథమిక విద్య నాణ్యత పరంగా అందించడంలో ఇంకా ఆందోళన కలిగిస్తూనే ఉన్నది. పైన పేర్కొన్న ఉదాంతమంతా నాణ్యానికి ఓవైపు బొమ్మ అనుకుంటే,అదే నాణ్యానికి మరొకవైపు బొరుసు సంగతి చూద్దాం..!

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ప్రవేటు పాఠశాలలకు ధీటుగా విద్య,వసతులు అందించాలని సంకల్పంతో ప్రతిష్టాత్మంగా పని చేస్తుంటే అందుకు భిన్నంగా విద్య బోధించే బోధకులు పైసా వసూల్ కార్యక్రమానికి నాంది పలికారు. వివరాల్లోకెళ్తే ప్రకాశంజిల్లా పరిధిలో గల చీమకుర్తి మండలం దేవరపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ఓ ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ అనుమతులు లేకుండా ఓ ప్రైవేటు పిక్నిక్ కార్యక్రమం పేరుతో ఒక్కొక్క విద్యార్థిని తల్లిదండ్రుల నుండి సుమారుగా 1000 రూపాయలు చొప్పున 150 మంది విద్యార్థుల తల్లిదండ్రుల నుండి సుమారుగా ఒక లక్ష 50 వేల రూపాయలను వసూలు చేసుకున్న వైనం పై

సోమవారం నాడు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దాసరి రవి రిటర్న్ గా ఫిర్యాదు చేయడం జరిగింది. అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో కొందరు ప్రభుత్వ ఉపాధ్యాయులు చేస్తున్నటువంటి అసాంఘిక కార్యక్రమాలకు,పైసా వసూల్ , విద్యా హక్కు చట్టానికి తూట్లు పొడుస్తూ నిత్యం వారు చేస్తున్న తప్పిదాల పై డేగ కన్ను తో వీక్షించి,తగు చర్యలు తీసుకోవాల్సినటువంటి జిల్లా విద్యాశాఖ అధికారులు కొందరు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల కమిటీలు ఇచ్చేటువంటి నెలవారి లంచాల మత్తులో నిద్ర వస్థలో ఉందంటూ ఆయన తన ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు విద్యాసంస్థలలో ఎక్కడ కూడా ప్రభుత్వ నియమ,నిర్బంధనలు అమలవుతున్న ఆనవాళ్ల కూడా కనిపించడం లేదన్నారు. జిల్లాలో ఏళ్ల తరబడి కొందరు మండల విద్యాశాఖ అధికారులు నేను లోకల్ అనే స్థాయికి రాజకీయ ఉద్యోగాలు చేస్తున్నారంటే విద్య హక్కు చట్టం ఏ స్థాయిలో దిగజారిపోతుందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు అంటూ ఆయన పేర్కొన్నారు. నేటి ప్రభుత్వ పరిపాలన పాలకులకు ప్రభుత్వ బడులంటే ఎందుకంత చులకన భావం కలిగి ఉంటున్నారంటూ ఆయన ప్రశ్నించారు..? జిల్లా కలెక్టర్ ఇప్పటికైనా స్పందించి తక్షణమే పైసా వసూల్ కు పాల్పడినటువంటి ప్రభుత్వ ఉపాధ్యాయుల పై నిజ నిర్ధారణ కమిటీ ఏర్పాటు చేసి నివేదికలో వాస్తవాలు నిరూపితమైన మరుసటి క్షణంలోనే సంబంధిత అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ యూత్ కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ఆయన డిమాండ్ చేశారు.

## "వెలిగొండ"ప్రాజెక్టును పూర్తిచేయాలి : ప్రభాకర్ రెడ్డి

**"కోనో కార్పస్ " చెట్లను వెంటనే తొలగించాలి : కాంగ్రెస్ కిసాన్ సెల్**

**" పశుగ్రాసం " లేక మూగజీవాలు తల్లడిల్లిపోతున్నాయి : కాంగ్రెస్ పార్టీ**

బ్యూరో ఇంచార్జ్(కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త

సోమవారం నాడు ఎర్రగొండపాలెం తహసిల్దార్ కార్యాలయం లో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో సంబంధిత అధికారులకు " కాంగ్రెస్ పార్టీ కిసాన్ " సెల్ యూనియన్ నాయకులు " గోగంటి ప్రభాకర్ రెడ్డి " పలు ప్రజాసమస్యల పై వినతి పత్రం రూపంలో అందించడం జరిగింది. అనంతరం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడిచిన ముప్పై ఏళ్లుగా కొనసాగుతున్న వెలిగొండ ప్రాజెక్టును ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపి త్వరితగతిన పూర్తి చేయాలని,యుద్ధ ప్రతిపాదకన రాష్ట్ర బడ్జెట్లో ప్రత్యేక నిధి కింద ఐదువేల కోట్ల రూపాయలను కేటాయించి పశ్చిమ ప్రకాశం ఆశాకిరణమైనా "వెలుగొండ ప్రాజెక్టు "ను సత్వరమే పూర్తి చేయాల్సిందిగా కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ యూనియన్ తరపున ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ఆయన డిమాండ్ చేశారు. అలాగే " కోనోకార్పస్ " చెట్లు ఏపీలో చాలా చోట్ల ఉన్నాయి. వీటిని పెంచవద్దని ఏపీ ప్రభుత్వం చెబుతోంది. ఈ మొక్కలను ఎక్కడా నాటవద్దని ఇప్పటికే "డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ " పిలుపునిచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అసలు ఈ చెట్ల వల్ల మనకు జరిగే నష్టం తెలుసుకుంటేనే ప్రజలంతా భయాందోళనకు గురవుతారంటూ కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ యూనియన్ నాయకులు గోగంటి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ చెట్లను అధికంగా నాటితే భూగర్భ జలాల నిల్వలు కూడా తగ్గిపోతాయి. ఏడేళ్ల క్రితం వడోదరలో 24000 చెట్లను నాటారు. కొన్ని రోజులకే ఆ ప్రదేశంలో భూగర్భ జలాలు నిల్వలు తగ్గిపోయాయన్నారు. దాదాపు లక్ష లీటర్ల వరకు భూగర్భ జలాలు తగ్గుముఖం పట్టినట్టు అధికారులు గుర్తించారు. ఇలాగే కొనసాగితే ఆ నగరంలో నీటి కొరత ఏర్పడే అవకాశం ఉంది. ఈ మొక్కలు పెంచడం వల్ల నీటి కొరత వచ్చే అవకాశం ఎక్కడైనా అధికంగా ఏర్పడే పరిస్థితి నెలకొంది అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా పశు గ్రాసం కొరతతో రైతులకు పశువుల పోషణ భారంగా మారుతోందన్నారు. ఆరుబయట మేత లభించక మూగ జీవాలు తల్లడిల్లిపోతు న్నాయంటూ,వ్యవసాయ రంగంలో వచ్చిన



మార్పుల ఫలితంగా పశుగ్రాసం దొరకని దుస్థితి నెలకొనడంతో, గడ్డి ధరలు కూడా ఆకాశన్నంటాయంటూ ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రతిచోట ప్రభుత్వ రెవిన్యూ అసైన్మెంట్ భూములలో స్వచ్ఛందంగా పశు గ్రాసం పంటల పెంపకాన్ని ప్రోత్సహించాలంటూ ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలకు బాబు షూరిటీలకు గ్యారెంటీ ఏది చంద్రబాబు

ఎమ్మిగనూరు నీలగిరి వార్త (2 డిసెంబర్)

వైయస్ఆర్ సిపి కేంద్ర పార్టి కార్యాలయం పిలుపు మేరకు, వైయస్ఆర్ సిపి ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జి బుట్టా రేణుక ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు పట్టణంలోని వైయస్ ఆర్ సిపి నియోజకవర్గ పార్టీ కార్యాలయం నుండి విద్యుత్ శాఖ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి విద్యుత్ శాఖ కార్యాలయం ముందు నిరసన తెలియజేసి విద్యుత్ శాఖా ఎడి గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వైయస్ఆర్ సిపి వీరశైవ లింగాయాత్ విభాగ రాష్ట్ర అధ్యక్షులు వై రుద్ర గౌడ్,వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్,పట్టణ అధికార ప్రతినిధి సునీల్,కౌన్సిలర్ నాగేశప్పా,నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు విరూపక్షి రెడ్డి,మాజీ ఎల్ ఎల్ సి డైరెక్టర్ గడ్డం నారయణ రెడ్డి మాట్లాడుతూ బాబు ష్యూరిటీ.. భవిష్యతు గ్యారంటీ అని టీడీపీ నేతలు ప్రచారం చేయగా.. వాస్తవ పరిస్థితి చూస్తే బాబు ష్యూరి టీ.. బాదుడు గ్యారంటీ అనేది స్పష్టంగా తెలుస్తోందని ఆరు నెలల్లో రెండుసార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలకు వాతలు పెట్టిన చంద్ర బాబు విద్యుత్ చార్జీలు పెంచి, తమపై నిందలు మోపడం దారుణమన్నారు. ఈ ఐదు నెలల్లోనే ప్రజలపై రూ.15,486 కోట్ల అదనపు భారం మోపితే.. చంద్రబాబు హయాంలో ఇప్పటి వరకు రూ.90 వేల కోట్ల భారం వేశారని మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో కరెంట్ చార్జీలు పెంచనని చెప్పి ఇష్టారీతిన పెంచుతున్నారని దుయ్యబట్టారు. విద్యుత్ రంగం పెనుసంక్షోభంలో కూరుకుపోవడానికి చంద్రబాబే ప్రధాన కారకుడని ఇప్పటికే దారుణంగా మండుతున్న నిత్యావసర సరుకుల ధరలు, పప్పు, ఉప్పు మొదలుకుని వంటనూనె వరకు ధరలు, స్కూల్ ఫీజుల మోతకు తోడు విద్యుత్ చార్జీల భారంతో సామాన్యుల నడ్డి విరుగుతోందన్నారు. పీపీఏలతో రూ.87,500 కోట్లు ఆవిరి రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా వైయస్ఆర్ సిపి ప్రభుత్వం, కేంద్ర ప్రభు త్వానికి చెందిన సెకీతో ఇంటర్ స్టేట్ ట్రాన్స్మిషన్ ఛార్జీ (ఐఎస్ఈసీ)తో కలిపి యూనిట్ విద్యుత్ రూ.2.49కే సరఫరా చేసేలా ఒప్పందం చేసుకుందన్నారు. అంత తక్కువ ధరకే సౌర విద్యుత్ అందుబాటులోకి రావడం వల్ల ప్రభు



త్వానికి ఏటా రూ.4,400 కోట్లు ఆదా అవుతుందని,ఈ విధంగా 25 ఏళ్లలో రూ.1.10 లక్షల కోట్లు ఆదా చేస్తే సంపద సృష్టించినట్టే కదా అని చెప్పారు. అదే చంద్రబాబు ప్రభుత్వం 2014-19 మధ్య విండ్ పవర్కు సంబంధించి 3,494 మెగావాట్లకు 133 ఒప్పందాలు చేసుకోగా.. గరిష్టంగా రూ.4.48కు అవగాహన కుదిరిందన్నారు.

సోలార్ పవర్కు సంబంధించి 2,500 మెగావాట్లకు రూ.6.80 లెక్కన ఒప్పం దాలు చేసుకున్నారని తెలిపారు. చంద్రబాబు ఒప్పందాల మేరకు సగటు రేటు రూ.5.10 తెలిపారు. బి

3,494 మెగావాట్ల విండ్ పీపీఏలకు సంబంధించి చంద్రబాబు చేసుకున్న ఒప్పందం రూ.4.84 కంటే మా ప్రభుత్వం చేసుకున్న రేటు రూ.2.49తో బేరీజు వేస్తే రూ.2.35 తక్కువ అన్నారు. 3,500 మెగావాట్లు అంటే 9 వేల మిలియను యూనిట్లకు రూ.2.35 చొప్పున లెక్కిస్తే ఏటా రూ.2 వేల కోట్లు ఇలా 25 ఏళ్లల్లో రూ.50 వేల కోట్లు కేవలం చంద్రబాబు చేసుకున్న విండ్ యూనిట్ల వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడుతుందన్నారు. ఇక సోలార్ ఎనర్జీ ఒప్పందాలు చూస్తే చంద్రబాబు 2,400 మెగావాట్లకు చేసుకున్న ఒప్పందం యావరేజ్ ప్రైజ్ రూ.5.90.అదే మా ప్రభుత్వం రూ.2.49కే ఒప్పందం చేసుకుంది.

అంటే బాబు హయాంలో కన్నా మా హయాంలోనే రూ.3.41 తక్కువని తెలిపారు. 2,400 మెగావాట్లు అంటే 4,200 మిలియన్ యూనిట్లపై ఏటా రూ.1,500 కోట్లు, 25 ఏళ్లకు రూ.37,500 కోట్లు ప్రభుత్వంపై భారం పడుతుందన్నారు. తమ ప్రభుత్వం చేసుకున్న విద్యుత్ ఒప్పందం వల్ల 25 ఏళ్లలో రాష్ట్రానికి రూ.1.10 లక్షల కోట్లు ఆదాయం వస్తే చంద్ర బాబు చేసుకున్న ఒప్పందాల వల్ల రూ.87,500 కోట్ల సంపద ఆవిరవుతోందన్నారు. 2014-19 మధ్య పాలించిన చంద్రబాబు దిగిపోయే నాటికి రూ.86,215 కోట్లు అప్పుల ఊబిలోకి డిస్కమ్లు వెళ్లిపోయాయని వివరించారు.

ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు, ఎమ్మిగనూరు గోనెగండ్లనందవరం మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు,మండల/మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్లు, వార్డు ఇన్చార్జిలు,సచివాలయం కన్వీనర్లు,గృహ సారథులు, నాయకులు,కార్యకర్తలు,అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



## డాక్టర్ మర్రి చెన్నారెడ్డి 28వ వర్ధంతి జరుపుకున్న వివిధ పార్టీ నాయకులు



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు, వివిధ రాష్ట్రాల గవర్నర్ గా పనిచేసిన దివంగత డాక్టర్ మర్రి చెన్నా రెడ్డి 28 వ వర్ధంతి సందర్భంగా కమలానగర్ విగ్రహ కూడలియందు గల డాక్టర్ మర్రి చెన్నారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో మర్రి చెన్నా రెడ్డి సేవలను పురస్కరించుకొని వివిధ పార్టీల రాజకీయ నాయకులు వికాస్ మండలి సభ్యులు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె మందారిక అయిన అందించినటువంటి సేవలు గురించి కొనియాడారు , ఇట్టి కార్యక్రమంలో చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య ఎక్స్ పి ఏ సి ఎస్ చైర్మన్ కిషన్ నాయక్ , చెన్నారెడ్డి విగ్రహ ప్రతిష్టాతాత్మక కన్వీనర్ కె .అనంత్ రెడ్డి , కృష్ణారెడ్డి బి- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల పాల్గొన్నారు, అలాగే అనంతపద్మనాభ కళాశాల ఆవరణలో గల దివంగత డాక్టర్, మర్రి చెన్నారెడ్డి విగ్రహానికి కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చెర్లపల్లి రమేష్, డి బ్లాక్ అధ్యక్షులు అనంతరెడ్డి, గౌస్.

## వికారాబాద్ టు హైదరాబాద్ వెళ్లే రహదారిలో ఆలూర్ గేటు దగ్గర ఘోర రోడ్డు ప్రమాదం

### అదుపుతప్పి లారీ వ్యాపారుల పైకి దూసుకు వెళ్లడంతో ప్రస్తుతం ముగ్గురు చనిపోయినట్లు తెలుస్తుంది

### ఇంకా మృతుల సంఖ్య తెలియవలసి ఉంది

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి



హైదరాబాద్ నుండి వికారాబాద్ వెళ్లే రహదారిలో ఆలూరు గేటు వద్దన రోజువారి దినసరి వ్యాపారస్తులు కూరగాయలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తుందే వారిని ఎప్పటిలాగే కూరగాయలు అమ్ముతుండగా మృత్యు రూపంలో లారీ వచ్చి వారి పైనుండి వెళ్లడంతో ముగ్గురు చనిపోయినట్లు నిర్ధారించారు ఇంకా మృతుల సంఖ్య తెలియవలసి ఉందని పేర్కొన్నారు చాలామందికి కాళ్లు చేతులు విరగడంతో ఘోరమైన స్థితిలో పడి ఉన్నారని ప్రజలు పేర్కొన్నారు. రికార్డు తగాలి డొక్కాడని పరిస్థితిలో కూరగాయలు అమ్ముకొని వ్యాపారుగా జీవనం సాగిస్తున్న ఈ అమాయకమైన ప్రజలను ప్రభుత్వం ఆదుకొని ఆర్థిక సాయం అందించవలసిందిగా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థులకు సకాలంలో స్కాలర్షిప్ అందించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎస్సీ విద్యార్థులకు అందించే పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ పై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ శాఖల అధికారులతో కలిసి జిల్లాలోని వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్ , యాజమాన్యాలతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులనుద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... పోస్టు మేట్రిక్ స్కాలర్ షిప్ కు దరఖాస్తు చేసుకునే క్రమంలో వస్తున్న సమస్యలను అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పదవ తరగతి సర్టిఫికెట్ లో ఉన్న వివరాలకు ఆధార్ కార్డులో ఉండే విధంగా తప్పులను సరి చేసుకునేందుకు వీలుగా ఆధార్ కిట్లను సమకూర్చుకోవాలన్నారు. విద్యార్థుల గ్యాప్ సర్టిఫికెట్ నిమిత్తం కళాశాల ప్రిన్సిపాల్స్, యాజమాన్యాలు డీఎస్సీడివో కు విద్యార్థుల జాబితాలను సమర్పించాలని తెలిపారు. నూతన మార్గదర్శకాలకు అనుగుణంగా ఇ-పాస్ పోర్టల్ స్కాలర్ షిప్ నిమిత్తం రిజిస్టర్ చేసుకున్నట్లయితే స్కాలర్ షిప్ త్వరలో మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. సమీక్ష సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి మల్లేశం, డిటిడిఓ కమలాకర్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శంకర్ నాయక్, సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారిని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

### ఇంతటి ఘోర ప్రమాదం అత్యంత బాధాకరం

### పలు పార్టీలకు చెందిన నాయకులు చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలోకి వెళ్లారు

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి





చేవెళ్ల మండలం ఆలూరు గేటు వద్ద జరిగినటువంటి దుర్ఘటనలు గురించి తెలిసిన పలు పార్టీల నాయకులు ఎంతో దిగ్భ్రాంతికి గురయ్యారని అన్నారు. పొట్టకూటి కోసం కూరగాయలు అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్న పలు కుటుంబాలు రోడ్డు పాలు కావడంతో ఎంతో బాధ కరమైన విషయమని పేర్కొన్నారు ఆలూరు గ్రామానికి చెందిన ప్రజలు తీవ్ర ఆందోళనకు లోనయ్యారు ఇప్పటివరకు నలుగురు ప్రాణాలు కోల్పోయినారు అని పదిమందికి పైగా తీవ్రమైన గాయాలు అయ్యాయని చెప్పారు హైదరాబాద్ నుంచి చేవెళ్ల వైపు పోతున్న లారీ డ్రైవర్ మద్యం మత్తులో వేగంగా వెళుతూ అదుపు తప్పి ఆలూరు గేటు మీదుగా కూరగాయలు అమ్ముకునే వారి మీద దూసుకుపోవడంతో వ్యాపారస్తులు అక్కడికక్కడే ప్రాణాలు వదలడంతో చుట్టుపక్కల అమ్ముకుంటున్న వ్యాపారులు భయాందోళనకు గురయ్యారని పేర్కొన్నారు వారి మీదకు లారీని వస్తుందని ఎప్పుడు గుర్తించలేకపోయారని ఎంతో ఆశలతో తన కుటుంబాన్ని పోషించుకోవాలన్న ఆలోచనతో కష్టపడి వ్యాపారం చేసుకుంటూ కూరగాయలు అమ్ముకునే కుటుంబాలలో దుఃఖ సంద్రమం నెలకొందని పేర్కొన్నారు ఇంకా ఎంతమందికి అపాయం జరిగిందో తెలుసుకోవాలంటే పూర్తి వివరాలు తెలియాల్సిందని అన్నారు అదేవిధంగా నిన్న జరిగినటువంటి రోడ్డు ప్రమాదంలో ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన భార్యాభర్తలు చనిపోగా ఆలూరు గేటు సమీపంలో జరిగిన గంట సమయంలోనే అంగడి దగ్గర స్కూటీ పైన వస్తున్న వ్యక్తిని డీసీఎం ఢీ కొనడంతో వ్యక్తి అక్కడికక్కడ మృతి చెందడం ఎంతో బాధాకరమని పేర్కొన్నారు. ఇంతటి ఘోరానికి ఒడి కడుతున్న హైదరాబాద్ మీదుగా వికారాబాద్ రోడ్డులో తగు సూచన లేకపోవడం కారణమా అని ప్రజలు అంటున్నారు. ప్రభుత్వపరంగా మృతి చెందిన వారికి గాయపడిన వారికి అన్ని విధాలుగా ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని వారు పేర్కొంటున్నారు అదేవిధంగా పలు పార్టీలకు చెందిన నాయకులు వచ్చి ఆసుపత్రిలో ధైర్యం చెప్పడానికి ప్రయత్నిస్తున్న దాదాపు ఎంతగానో బాధాకరంలో ఉన్నటువంటి కుటుంబాలను ధైర్యం చెప్పే విధంగా ప్రాధేయపడడం జరిగిందని పేర్కొన్నారు . ఈ దుర్ఘటన జరిగిన వెంటనే కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ భీమ్ భారత్ , చింపుల సత్యనారాయణ రెడ్డి హటావోటిన చేవెళ్ల ఆసుపత్రికి వెళ్లి మృతి చెందిన కుటుంబాలకు ధైర్యం చెప్పి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ విప్ మహేందర్ రెడ్డి తో కలిసి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మహేశ్వరం ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ నాయకులు సబిత ఇంద్రారెడ్డి తో పాటు బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి చేవెళ్ల ఆసుపత్రికి రావడం జరిగింది .ప్రమాదం జరిగిన కు టుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు ప్రమాదం బాధాకరం దురదృష్టకరమని బాధితులు అందరు రైతులు కావడంతో చాలా బాధాకరంగా ఉందని బాధ్యత కుటుంబాలను ఆదుకుంటామని పేర్కొన్నారు. ప్రమాదం జరిగిందని తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి చేవెళ్ల ఆర్డిఓ తో కలిసి ప్రమాద అంశాలపై చర్చించడం జరిగిందని పేర్కొన్నారు ఇలాంటి దుర్ఘటమైన సంఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకున్న విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు.

## రెండు రోజులు వికలాంగుల నిరాహార దీక్షకు పిలుపు

### వికలాంగులకు 6000 పింఛను తో పాటు బస్సు పాసు ఇవ్వాలి

### వికలాంగుల బందు 10 లక్షలు ఇవ్వాలి

### న్యాయం జరిగే వరకూ నిరాహార దీక్ష చేయడం జరుగుతుంది

### వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పోతురాజు సుధీర్

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సింలు



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

సోమవారం భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సిములు ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు పోతురాజు సుధీర్ అధ్యక్షతన వికారాబాద్ జిల్లా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మీడియా సమావేశం నిర్వహించారు. బీవీహెచ్పిఎస్ నాయకులు కావలి నర్సిములు, పోతురాజు సుధీర్ లు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిపెస్టోలో దివ్యాంగులకు ఇచ్చిన హామీలు సంవత్సరం గడిచినా ఇంత వరకు ఏ ఒక్క హామీ కూడా నేరవేర్చలేరని తెలిపారు. ఈ సందర్భంగా డిసెంబర్ 3వ తేదీన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పునస్కరించుకొని, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో రెండు రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్షకు పూనుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో దివ్యాంగులకు 4016 రూపాయల పెన్షన్ ను 6016 రూపాయాలకు, మరియు వృద్ధులు, వితంతువులకు, ఒంటరి మహిళలకు 2016 రూపాయల నుండి 4016 రూపాయలకు పెంచుతామణి హామీ ఇవ్వడం జరిగిందని గుర్తుచేశారు. సంవత్సరం గడిచినా కూడా పెన్షన్ ల ఊసే కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తడం లేదన్నారు. అదేవిదంగా ఆసరా కొత్త పెన్షన్ లు గత 4 సంవత్సరాల నుండి మంజురూ కాలేవని తెలిపారు. కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మంజూరు చేస్తారేమో అంటే వాళ్లు కూడా చెయ్యడం లేరన్నారు. ఆర్టీసి బస్సుల్లో దివ్యాంగులకు 5 సీట్లు కేటాయించి, ఆ సీట్లలో వాళ్లే కూర్చొనేటట్టు ఆర్టీసి అధికారులకు తగు గైడ్ లెన్స్ జారీ చెయ్యాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యాప్తంగా ఖాళీగా వున్న దివ్యాంగుల బ్యాక్ లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చెయ్యాలని, పంచాయతీ నుండి పార్లమెంట్ వరకు ఎన్నికల్లో 5% రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. నడవలేని వారికి ఎలాంటి షరతులు లేకుండా 3 వీలర్ మోటార్ బైక్ లు, బ్యాటరి సైకిల్స్ ఇవ్వాలని కోరారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవానికి స్వయంగా ముఖ్య మంత్రి హాజరై పలు సమస్యలు పరిష్కరించాలని కోరారు. తెలంగాణ లోని ప్రతి జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలలో దివ్యాంగుల భవనాలు నిర్మించి ఇవ్వాలని, వికలాంగులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని కోరారు. ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంక్ లలో ర్యాంపులు ఏర్పాటు చెయ్యాలని, దళిత బందు మాదిరిగా దివ్యాంగ బందు ఇవ్వాలని, బ్యాంకు లతో సంబంధం లేకుండా దివ్యాంగులకు 10 లక్షల రూపాయలు సబ్సిడీ రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.



## ఆసరా పింఛన్లు భూ సమస్యలపై 128 ఫిర్యాదుల సేకరణ

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి





ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని, ప్రజా వాణి పిర్యాదులను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఆసరా పెన్షన్, భూ సమస్య లపై (128 ) ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రాధాన్య పథకాలకు జిల్లా అధికారులు ప్రాధాన్యత క్రమంలో ఎప్పటికప్పుడు లక్ష్యాలను పూర్తిచేసేందుకు కృషి చేయాలని అన్నారు.ముందుగా పర్మిషన్ తీసుకోకుండా గురు కుల స్కూల్స్,కాలేజీలలో,పాటశాల లో ఎవ్వరిని కూడా అనుమతించరాదని, అనుమతి లేకుండా ఎవరైనా గురుకుల స్కూల్స్, కాలేజీ లలో ప్రవేశించడం జరిగితే సొసైటి రూల్స్ కు విరుద్ధమని ,కాబట్టి ఎవ్వరిని కూడా అనుమతించరాదని హెచ్చరించారు. సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రి ని వేగవంతం చేయాలనీ అధికారులకు ఆదేశించారు.మధ్యాహ్న భోజనానికి సంబంధించి అంగన్వాడీలు, పాఠశాలలు, రెసిడెన్సి పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో ఎలాంటి చిన్న లోపం లేకుండా చూసుకోవాలని అన్నారు. అన్ని పాఠశాలలో సంక్షేమ వసతి గృహాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని సజావుగా అమలు చేయాలనీ అధికారులకు ఆదేశించారు.సి.ఎం.కప్ క్రీడలను డిసెంబర్ 7వ తేదీ నుండి 21వ తేదీ వరకు చేపడుతున్నందున ముందస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలన్నారు.డిసెంబర్, 7వ తేదీ నుండి 8వ తేదీ వరకు గ్రామపంచాయతీ స్థాయిలో క్రీడలు నిర్వహి%ూ%చాలని , అదే నెలలో 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు మండల స్థాయిలోను, 16వ తేదీ నుండి 21వ తేదీ వరకు జిల్లా స్థాయిలో క్రీడలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలాల ప్రత్యేక అధికారులు మండల స్థాయిలో జరిగే అన్ని అంశాలపై దృష్టి సారించి ప్రత్యేక చొరవ చూపించాలని అన్నారు. ముఖ్యంగా సంబంధిత శాఖల అధికారులు కిందిస్థాయి సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఎక్కడ సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుదీర్, ట్రైని కలెక్టర్ ఉమా హారతి, ఆర్ డి ఓ వాసు చంద్ర, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## న్యూ గంజ్‌లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం

### శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ను పర్యవేక్షించిన వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ .



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

వికారాబాద్ మున్సిపల్‌లో పారిశుద్ధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 25వ వార్డు, చైర్ పర్సన్ గారి సొంత వార్డులోని న్యూ గంజ్ హనుమాన్ మందిర్ పక్కన నిర్వహించిన శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని చైర్ పర్సన్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ... మున్సిపల్ పరిధిలో ఎక్కడ చెత్తాచెదారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, కమిషనర్ జాకీర్ అహ్మద్, నాయకులు దీపు, సందీప్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ ఏసు, జవాన్ శీను, మున్సిపల్ సిబ్బంది రాజు, పారిశుద్ధ్య కార్మికులు ఉన్నారు.



## రోడ్డు ప్రమాదం గురించి తెలిసి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఆలూరు స్టేజి వద్ద వ్యాపారం చేసుకుంటున్న లారీ దూసుకు వెళ్లడంతో ప్రాణాలు వదిలిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిసింది రాష్ట్ర ముఖ్యమంత్రి త్ రెడ్డి ఈ ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సదుపాయాన్ని అందించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

## శ్రీ అయ్యప్ప స్వామి మహా పడి పూజ మహోత్సవం



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, మరియు భక్తులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పి ఎ సి చైర్మన్ అరెకపూడి గాంధీ .ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బాలింగ్ గౌతమ్ గౌడ్, నర్సింహ సాగర్, గణపతి, రవిశంకర్, భాస్కర్ రెడ్డి, గోవర్ధన్ ముదిరాజు, రమేష్ మరియు అయప్పస్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికైన రిషిక గౌడ్



మల్కాజిగిరి : నీలగిరి వార్త ప్రతినిధి

కరీంనగర్ లో నిర్వహించిన 68వ తెలంగాణ రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ హాకీ టోర్నమెంట్ లో అండర్-14 సనత్ నగర్ శాఖ మైనారిటీ గురుకుల పాఠశాల, మౌలాలి. విద్యార్థిని ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయింది. కరీంనగర్ లో నవంబరు 28 నుంచి జరిగిన రాష్ట్రస్థాయి హాకీ పోటీలో సనత్ నగర్ జట్టు తరపున 8వ తరగతి విద్యార్థిని రిషిక గౌడ్, ఏడవ తరగతి విద్యార్థినీలు చిన్మయి, హర్షిత, జాహ్నవి తరగతి, రిషిత, మనస్విని హాకీ కోచ్ పి. అనిత సహకారంతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సనత్ నగర్ గర్ల్స్ -1 పాఠశాల ప్రిన్సిపల్ మాధవి రెడ్డి డిసెంబర్ 6 నుండి 12 వ తేదీలో భూపాల్, మధ్యప్రదేశ్లో జరిగే జాతీయ హాకీ చంపియన్స్ టోర్నమెంట్ కు ఎంపికైన టీజీఎమ్ఆర్ఎస్ 8వ తరగతి చదువుతున్న రిషిక గౌడ్ ను అభినందించారు.

## చెప్పింది కొండంత చేసింది గోరంత ఇది కాంగ్రెస్ తీరు

**6 అబద్దాలు 66 మోసాలతో కాంగ్రెస్ గ్యారంటీలా గారడి...**

**ప్రజలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**బిజెపి జిల్లా కార్యదర్శి సార జగన్**

**నవాబుపేట్ మండల బిజెపి ఇన్చార్జ్ సోమనోల్ల రామకృష్ణారెడ్డి**



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో 6 అబద్దాలు 66 మోసలతో తెలంగాణ ప్రజలను నమ్మించి మోసం చేసారు ఆడబిడ్డలకు ప్రతినెలా 2500/- మహాలక్ష్మి పథకం అని చెప్పి ఏడాది పూర్తయినా ఇప్పటికి ఒక్క ఆడబిడ్డకు కూడా రాలేదు. 500 లకే సిలిండర్ అని అరకొరగా రాయితీ ఇచ్చి ఆడబిడ్డలను మోసం చేసిన కాంగ్రెస్ సర్కారుకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఆడబిడ్డలు అందరు ఈ ప్రభుత్వాన్ని తన్ని తారీమేయడానికి సిద్ధంగా ఉన్నారని బిజెపి జిల్లా కార్యదర్శి సారా జగన్ అన్నారు.గృహజ్యోతి అని ఏడాది పాలనలో ప్రజల జీవితాల్లో చీకట్లు నింపిన కాంగ్రెస్ పార్టీనీ నమ్మొద్దు అని బిజెపి మండల ఇంచార్జ్ సోమనోళ్ళ రామకృష్ణరెడ్డి అన్నారు.రైతులకు రైతు భరోసా 15000/- ఇస్తాం అని ఏడాది పూర్తయినా ఇప్పటికి రుణమాఫీ, రైతు భరోసా ఇవ్వని ఈ కాంగ్రెస్ పార్టీని రైతులు కూడా నమ్మడంలేదు.ఇలా అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ నమ్మించి నట్టేట ముంచిందని బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు బేగరి గాలయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు లక్ష్మణ్, శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి,వీరవసంత్ కుమార్,అర్జున్,తదితరులు పాల్గొన్నారు.

## నవాబు పేట్ మండల గ్రంథాలయాన్ని సందర్శించిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి

**ఘనంగా స్వాగతం పలికి నా నవాబుపేట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామా వెంకట్ రెడ్డి**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబు పేట్ మండలం



జిల్లా కేంద్రంలోని నవాబుపేట మండలంలోని గ్రంథాలయాన్ని సందర్శించిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డిని మర్యాద పూర్వకంగా స్వాగతిం చడం జరిగిందని పేర్కొన్నారు. రాజేష్ రెడ్డి ని శాలువా కప్పి శు భాకాంక్షలు తెలియజేసిన నవాబుపేట్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సామా వెంకటరెడ్డి తో పాటు. చిట్టి గిద్ద మాజీ ఎంపిటిసి మహమ్మద్ ఇక్బాల్, మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, తోటి అధికారుల నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## భారతీయ పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా..

**బేరి రామచందర్ యాదవ్**




శేరిలింగంపల్లి నీలగిరి వార్త

తెలంగాణా.. భారతీయ పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా అని సామాజిక సేవ రత్న, పరిగి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే బీసీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ అన్నారు. రతన్ టాటా మెమో రియల్ అవార్డు మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సామాజిక సేవ రత్న, పరిగి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే బీసీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్. అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం హైదరాబాద్ బాలా నగర్ లోని ఆడిటోరియం ఎఫిల్ లైఫ్ ఆర్ట్స్ క్రాఫ్ట్స్, కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ వారు ఎంతో మందికి ఉద్యోగాల కల్పనకై కృషి చేశారని, పేద ప్రజల ఆరోగ్యాల కోసం టాటా ట్రస్ట్ ద్వారా సేవలు అందించారు. ఎంతోమంది నిరుపేదలను చదివించినారు భారతదేశానికి గొప్ప గర్వకారణం రతన్ టాటా వారి అడుగుజాడల్లో మనమందరం నడవాలని, రతన్ టాటా దేశ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. కరోనా మహమ్మారి సమయంలో వందల కోట్ల రూపాయలు ప్రభుత్వానికి ఇచ్చినారు స్వర్గీయ రతన్ టాటాని పురస్కరించుకుని "రతన్ టాటా మెమోరియల్ అవార్డ్స్" పేరుతో "విద్య , వైద్య , సామాజిక , వాణిజ్య , పాత్రికేయ , సినీ సేవా రంగాలలో తమ సేవలందిస్తున్న సేవా తత్పరులను సత్కరించుకొని "రతన్ టాటా స్మారక పురస్కారాలని" అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. భారతీయ పారిశ్రామిక దిగ్గజం, సేవ మూర్తి భరతమాత ముద్దుబిడ్డ స్వర్గీయ రతన్ టాటా"ని పురస్కరించుకొని "ఈఫిల్ లైఫ్ ఆర్ట్స్ క్రాఫ్స్ కల్చరల్ సొసైటీ" వ్యవస్థాపక అధ్యక్షుడు "కలవకొలను శివరాం" మాట్లాడుతూ రతన్ టాటా కోట్లాది భారతీయ హృదయాలకు సీఈఓ అనే నినాదంతో నిర్వాహకుడు కే.శివరాం భావోద్వేకంతో రతన్ టాటా ని స్మరించుకున్నారు, ఈ నినాదం కేవలం నా ఒక్కడిదే కాదు యావత్ భారతీయుల అందరిదీ అని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా (ఎంఎస్ఎంఈ) జాయింట్ డైరెక్టర్ విజయ్ కుమార్ , అసిస్టెంట్ డైరెక్టర్ దశరథ్ , అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీధర్ , ఆయుర్వేదిక్ డాక్టర్ జి.లక్ష్మి , పొట్లూరి జగదీష్ తికిరికి విష్ణుమూర్తి , నందం రాంప్రసాద్ , ఆలపాటి లక్ష్మీనారాయణ , ఏడిది సుధాకర్ , ఫిలిం ప్రొడ్యూసర్ బాబ్జి , సినీ హీరో శ్రీచరణ్ ఎంతోమంది పారిశ్రామికవేత్తలు, పాత్రికేయులు, సామాజిక సేవామూర్తులు, మానవతావాదులు, టాటా వీరాభిమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం భారతదేశంలో మొట్టమొదటిసారిగా హైదరాబాద్ నుండి ప్రారంభం కావడం యావత్ తెలుగు ప్రజలందరూ గర్వించదగ్గ విషయమని అన్నారు ఎంఎస్ఎంఈ -డెవలప్మెంట్ ఫెసిలిటేషన్ ఆఫీస్ గవర్నమెంట్ భారతదేశం, ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ, బాలానగర్, హైదరాబాద్ ముఖ్య అతిథి గా. ఎస్.విజయ కుమార్ జాయింట్ డైరెక్టర్ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం , బాలానగర్, హైదరాబాద్ దశరథ్ సనోయి శ్రీధర్ ,వేదిక . ఆడిటోరియం, బాలా నగర్, హైదరాబాద్ తెలంగాణ ఎఫిల్ లైఫ్ ఆర్ట్స్ క్రాఫ్ట్స్ కల్చరల్ సొసైటీ (ఎన్జీఓ) జరిగిందని తెలిపారు.

## రాబోయే రోజుల్లో మరిన్ని అవార్డులు అందుకోవాలి

**చిన్న గండు రాజేందర్.**





రాజేంద్రనగర్ ,డిసెంబర్ 02,(నీల గిరి వార్త)

రాబోయే రోజుల్లో సేవా కార్యక్రమాల్లో మ%శీ%చర్ల నరేందర్ మరిన్ని అవార్డులు అందుకోవాలని టిఆర్ఎస్ సీనియర్ నాయకులు చిన్న గండు రాజేందర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలో సోమవారం రెండు రోజుల క్రితం చెన్నైలోని హొసూరులో జరిగిన ఓ కార్యక్రమంలో శంషాబాద్ ప్రాంతానికి చెందిన సంఘ సేవకులు రాజకీయ నాయకులు మంచెర్ల నరేందర్ ను సంస్కృతి విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ తో సన్మానించిన విషయం విధితమే. సోమవారం తన చిన్ననాటి స్నేహితులు చిన్న గండు రాజేందర్ రమేష్ హనుమంత్ ముదిరాజ్ భాస్కర్ తదితరులు ఆయన ఇంటికి వెళ్లి పుష్పగుచ్చులు అందజేసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో అంతర్జాతీయ అవార్డు డాక్టరేట్ పొందడం ఎంతో గర్వ కారణం అన్నారు. మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు వెళ్లి అవార్డులు అందుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు సన్నిహితులు పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో జాతీయ రహదారిపై బారులు తీరుతున్న బస్సులు

రాజేంద్రనగర్, డిసెంబర్ 2 ,(నీలగిరి వార్త)



శంషాబాద్ లోని జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ కింద ఆర్టీసీ బస్సులు బారులు తీరి నిలిచి ఉండడంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే పట్టణంలో ఫ్లైఓవర్ కింద పెద్ద ఎత్తున ఆర్టీసీ బస్సులు నిలుపుతుండడం ఒకవైపు ప్యాసింజర్స్ బస్సుల కోసం ఎదురు చూస్తుండడం అతివేగంగా వెళ్లే బస్సులు మరోవైపు ఇతర వాహనాలుతో నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ఇటీవల ఫ్లైఓవర్ కింద సిద్ధాంతి వెళ్లే రూటు తదితర ప్రాంతాల్లో బస్సులు బారులు తీరు నిలుపుతున్నారు. రోడ్డుమీద నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తూ ఉండడం గతంలో కూడా రోడ్డు దాటే క్రమంలో ఎన్నో ప్రమాదాలు జరిగాయని ఎంతో మంది చనిపోయారు. ఫ్లై ఓవర్ ఏర్పడిన తర్వాత కూడా జాతీయ రహదారిపై వాహనాల రద్దీ ఏమాత్రం తగ్గకపోవడం మరి ఇదే ప్రాంతంలో బస్సులు నిలిపి ఉంచడం ఇతర వాహన నిల్పడం వల్ల ఆ మార్గం గుండా వెళ్లే వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. అంతేకాకుండా ఓటర్ల ముందు భారీ ఎత్తున వాహనాలు నిలపడం అతివేగంగా వచ్చే వాహనాలతో ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని అటు స్థానికులు వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. దిన దినాభివృద్ధి చెందుతున్న శంషాబాద్ పట్టణంలో ఫ్లైఓవర్ కింది మార్గంలో అనేక వాహనాలు నిలపడం పలు వ్యాపార సంస్థల వద్ద పార్కింగ్ లేకపోవడం రోడ్డుపైనే వాహనాలు నిలిపి ఉండడంతో వాహనదారుడు నిత్యం అవస్థలు పడుతూ ఆందోళన చెందుతున్నారు. హోటల్స్ ముందు వ్యాపార సంస్థల ముందు ఇలా వాహనాలు హిస్టారీతిగా నిలుపుతుండడంతో ఏ ప్రమాదం ఎప్పుడు ముంచుకొస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి ఫ్లైఓవర్ కింద ప్రాంతంలో వాహనాలు నిల్పకుండా ఆ మార్గం ఉండే వాహనాలు సులభంగా వెళ్లిపోయే విధంగా చూడాలని కోరుతున్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమం

**ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలి**

**అర్జిఐఏ ట్రాఫిక్ సి ఐ రాజు**

రాజేంద్రనగర్,డిసెంబర్ 02,(నీలగిరి వార్త)




ట్రాఫిక్ నిబంధనల పై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి వుండాలి అని అర్జి ఐ ఎ ట్రాఫిక్ సి ఐ రాజు అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజక వర్గం శంషాబాద్ పురపాలక పరిధి లో సోమవారం స్థానిక శ్రీ చైతన్య పాంశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్జి ఐ ఎ ఠాణా సి ఐ రాజు విచ్చేసి విద్యార్థులకు ట్రాఫిక్ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సి ఐ రాజు మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడప కూడదు అన్నారు. రోడ్డు పై కి వచ్చే వాహనదారులు తప్పకుండా హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించాలని అన్నారు.అదే విధంగా సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని అనేక మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు.ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనదారులు తమ గమ్య స్థానాలకు చేరుకోవాలని అన్నారు.నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలు కొని తెచ్చు కోవద్దని అన్నారు.పిల్లలు చిన్న వయస్సులో వాహనాలు నడపొద్దు అన్నారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రావణి జానయ్య శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగునికి ఆర్థిక సహాయం అందచేసిన లయన్స్ క్లబ్




శేరిలింగంపల్లి నీలగిరి వార్త

హఫీజపేట్ ప్రాంతానికి చెందిన కృష్ణ అనే వికలాంగునికి ఆరోగ్య చికిత్స కోసం లయన్స్ క్లబ్ ఆఫ్ హెూప్ ఆర్థిక సహాయం అందచేసారు. చందానగర్ లో నిర్వహించిన కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొండ విజయ్ కుమార్ చేతులమీదుగా రూపాయలు 10 వేల నగదును అందచేసారు. ఈ కా కార్యక్రమలో క్లబ్ అధ్యక్షుడు బి మధుసూదన్ రెడ్డి, ప్రదాన కార్యదర్శి సింగరెడ్డి శాంతి భూషణ్ రెడ్డి, బర్కా మల్లేష్ యాదవ్, మారం ప్రసాద్, సింగదాసరి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పరువు హత్య



**మహిళ కానిస్టేబుల్ దారుణ హత్య**

హయత్ నగర్ నీలగిరి వార్త (డిసెంబర్ 2):



రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం పరిధి రాయపోలు గ్రామానికి చెందిన కొంగర రమేష్ -పద్మ దంపతుల కు ముగ్గురు సంతానం, ఇద్దరు అమ్మాయిలు, ఒక అబ్బాయి, చిన్న కూతురైన నాగమణి హయత్ నగర్ పోలీసు ఠాణా లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తుంది. రెండు వారాల క్రితం అదే గ్రామానికి చెందిన ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన శ్రీకాంత్ అనే యువకుడిని ప్రేమించి పెళ్ళి చేసుకుంది. తమకు ఇష్టం లేని సామాజికవర్గానికి చెందిన శ్రీకాంత్ ను పెళ్ళి చేసుకుని తమ పరువు తీసిందని భావించిన నాగమణి సోదరుడు పరమేష్ కక్ష పెంచుకున్నాడు. సోమవారం ఉదయం నాగమణి విధులకు అని ఇంటి నుంచి తన ద్విచక్ర వాహనాంపై వెళ్లుతుండగా సోదరుడు పరమేష్ వెంబడించాడు. అదును చూసి పరమేష్ తన కారుతో వెనుక నుండి నాగమణి బైక్ ను ఢీ కొట్టడంతో కింది పడిపోయిన నాగమణి పై పరమేష్ తన వెంట తెచ్చుకున్న కత్తితో మెహంపై విచక్షణ రహితంగా దాడి చేశాడు. దీంతో నాగమణి అక్కడికక్కడే మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఇబ్రహీంపట్నం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## శ్రీ విశ్వనాథ స్వామి దేవాలయంలో ముగిసిన కార్తీక మాస పూజలు



నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ రోడ్ లో గల అతి పురాతన మైన శ్రీ విశ్వనాథ స్వామి దేవాలయంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకొని గత నెల రోజులుగా జరుగుతున్న పూజలు సోమవారం పోలీ స్వర్గంతో ముగిశాయి. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. దేవాలయంలో నంది వాహనంపై శివపార్వతుల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక అలంకరణ చేసి దేవాలయం చుట్టూ 21 ప్రదక్షణలు నిర్వహించారు. గత 30 రోజులుగా పూజలు అందుకున్న ఆకాశ దీపానికి ప్రత్యేక పూజలు నిర్వహించి పరిసమాప్తి చేశారు. సోమవారం కావడంతో భక్తులు తెల్లవారుజాము నుండి పోటెత్తారు. ఈ కార్యక్రమంలో దేవాలయం సహాయ అర్చకులు వలివేటి సాగర్ శర్మ, సిబ్బంది సతీష్, శివ స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..



## దంపతులను సన్మానించిన శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయం దేవాలయ కమిటీ



దేవరకొండ నీలగిరి వార్త

శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా అమ్మవారి చీరను వేలంపాట ద్వారా దక్కించుకున్న గట్టుప్పలకు చెందిన పున్న శివకృష్ణ చిన్మయి దంపతులు సోమవారం దేవాలయాన్ని సందర్శించి 9,500 రూపాయలను చెల్లించారు. ఈ సందర్భంగా దేవాలయ అధ్యక్షులు గౌరవ అధ్యక్షులు కమిటీ సభ్యులు కలిసి దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు వనం జగదీశ్వర్, గౌరవ అధ్యక్షులు సిరిపోతు శ్రీరాములు, చేరుపెల్లి యల్లయ్య జయలక్ష్మి, వనం సుజాత, మునిని నాగలక్ష్మి ,వడ్డేపల్లి గీత వడ్డేపల్లి కిరణ్, పార్థసారథి, అంజన్ ,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో గాయత్రీ పరివార్ యజ్ఞం



దేవరకొండ నీలగిరి వార్త

శ్రీ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో మహా గాయత్రీ యజ్ఞాన్ని ఘనంగా నిర్వహించారు. దేవాలయంలో సోమవారం ఉదయం తెల్లవారుజామున స్వామివారికి అభిషేకాలు అర్చనలు నిర్వహించి పది గంటలకు సామూహికంగా దంపతులచే గాయత్రీ యజ్ఞాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాయత్రి యజ్ఞం యజ్ఞంలో పాల్గొన్న వారికి గాయత్రి మాత యజ్ఞ భగవాన్ వేద భగవాసుల ఆశీస్సులు పొందుతారని తెలిపారు. పెద్ద ఎత్తున హాజరైన మహిళలు భక్తులు దేవాలయంలో అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు గౌరవ అధ్యక్షులు గౌరవ కమిటీ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి వారి కుంకుమ అర్చన కార్యక్రమంలో పాల్గొన ఎమ్మెల్యే బాలు నాయక్





దేవరకొండ నీలగిరి వార్త

కార్తీక మాసం ముగింపు సందర్భంగా సోమవారం దేవరకొండ పట్టణ పరిధిలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దేవాలయంలో ఏర్పాటు చేసిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి కుంకుమ అర్చన కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొని,వేద పండితుల మంత్రోచ్ఛారణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి,వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ దేవరకొండ నియోజక వర్గ ప్రాంత ప్రజలపై ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పానుగంటి మల్లయ్య ప్రధాన కార్యదర్శి శీల వెంకన్న కోశాధికారి ఇమ్మడి భద్రయ్య మున్సిపల్ ఛైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపీపీ బిక్కు నాయక్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ, మాజీ సర్పంచ్ రంగాయ్య గౌడ్,పాప నాయక్, కర్నాటి పురుషోత్తం, గోవిందు శ్రీనివాస్, యువ నాయకులు బాబు రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వినయ్ రెడ్డిని విమర్శిస్తే సహించేది లేదు



ఆర్మూర్ ప్రతినిధి, డిసెంబర్ 2: (నీలగిరి వార్త )

ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీనియోజకవర్గ ఇన్చార్జి వినయ్ రెడ్డిని విమర్శిస్తే ఊరుకునేది లేదని ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏఎంసీ ఛైర్మన్ సాయిబాబా గౌడ్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని పీవీఆర్ కాంగ్రెస్ భవన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సాయిబాబా గౌడ్ మాట్లాడుతూ వినయ్ రెడ్డి ప్రజాప్రతినిధి హెూదాలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ స్థల పరిశీలనకు అధికారులతో కలిసి వెళ్లారన్నారు. ఏ ప్రొటోకాల్తో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో బీజేపీ నాయకులు సమావేశం పెట్టారో సమాధానం చెప్పాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ షేక్ మున్ను, కాంగ్రెస్ నాయకులు అయ్యప్ప శ్రీనివాస్, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మోత్కూర్ లింగాగౌడ్, లిక్కి శంకర్ , పండిత్ పవన్, కొంతం మురళి, ఫయాజ్ కౌన్సిలర్లు , కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సిపిఎం జిల్లా కార్యదర్శిగా మల్లు నాగార్జున రెడ్డి ఎన్నిక

### 9 మందితో జిల్లా కార్యదర్శి వర్గం

### 34 మందితో జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

నీలగిరి వార్త, సూర్యాపేట:-:

నవంబర్ 29,30, డిసెంబర్ 1 తేదీలలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన సిపిఎం సూర్యాపేట జిల్లా మూడో మహాసభలు ముగిసాయి. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శిగా తిరిగి మల్లు నాగార్జున రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు 9 మందితో జిల్లా కార్యదర్శి వర్గం, 34 మందితో జిల్లా కమిటీ ఎన్నుకున్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా మల్లు నాగార్జున రెడ్డి, (జిల్లా కేంద్రం)నెమ్మది వెంకటేశ్వర్లు, (జిల్లా కేంద్రం)కొలిశెట్టి యాదగిరిరావు, (జిల్లా కేంద్రం )పారేపల్లి శేఖర్ రావు, (నేరేడుచర్ల టౌన్) నాగారపు పాండు, (హుజూర్ నగర్ టౌన్ ) మట్టి పెల్లి సైదులు, (జిల్లా కేంద్రం ) చెరుకు ఏకలక్ష్మి, (జిల్లా కేంద్రం )కోట గోపి, (జిల్లా కేంద్రం) ములకలపల్లి రాములు( జిల్లా కేంద్రం) ఎన్నికయ్యారు. జిల్లా కమిటీ సభ్యులుగా దండ వెంకటరెడ్డి, ఆత్మకూర్ (ఎస్) వేల్పుల వెంకన్న, (జిల్లా కేంద్రం ) జె. నరసింహారావు, (జిల్లా కేంద్రం) ధనియాకుల శ్రీకాంత్, (జిల్లా కేంద్రం)వీరబోయిన రవి, (జిల్లా కేంద్రం ) కొప్పుల రజిత, (సూర్యాపేట త్రీ టౌన్ )మేకన పోయిన శేఖర్, (సూర్యాపేట త్రీ టౌన్ )ఎల్లూరి గోవింద్, (సూర్యాపేట వన్ టౌన్ ) మద్దెల జ్యోతి, (సూర్యాపేట వన్ టౌన్) కందాల శంకర్ రెడ్డి, (నూతనకల్ ) బుర్ర శ్రీనివాస్, (తుంగతుర్తి) పులుసు సత్యం, (నూతనకల్ ) మిట్ట గడుపుల ముత్యాలు, (కోదాడ)బెల్లంకొండ సత్యనారాయణ, (నడిగూడెం)బెల్లంకొండ వెంకటేశ్వర్లు (నడిగూడెం)పల్లె వెంకట్ రెడ్డి, హుజూర్ నగర్



(టౌన్) దుగ్గి బ్రహ్మం, (హుజూర్ నగర్ టౌన్) భూక్య పాండు నాయక్, (మఠంపల్లి) వట్టెపు సైదులు, (మేళ్లచెరువు) షేక్ యాకూబ్, (గరిడేపల్లి) కొదమగుండ్ల నగేష్, (నేరేడుచర్ల టౌన్) కందగట్ల అనంత ప్రకాష్, (పాలకీడు )షేక్ సైదా, (మునగాల) జూలకంటి విజయలక్ష్మి, (మునగాల)బచ్చల కూర స్వరాజ్యం (మునగాల)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

తీర్మానాలు

సిపిఎం పార్టీ జిల్లా మూడవ మహాసభల సందర్భంగా 17 తీర్మానాలు ప్రవేశపెట్టగా మహాసభలో పాల్గొన్న ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

1,జిల్లా సమగ్ర అభివృద్ధికి చర్యలు చేపట్టాలి.

2, రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి. రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేయాలి.రైతు భరోసానిధులు విడుదల చేయాలి.

3,వ్యవసాయ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తామన్న ఏడాదికి 12000 వెంటనే ఇవ్వాలి. పేదలందరికీ ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి. ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలి.

4,కార్మికుల సమస్యలు పరిష్కరించాలి,సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలి.

5,మహిళలపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలు అరికట్టాలి.

6,నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి.

7, అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు వర్తింప చేయాలి.

8,ఉద్యోగ,ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి.

9,ప్రజలందరికీ విద్య,వైద్యం ఉచితంగా అందించాలి.

10, ఆర్టీసీలో ప్రజాతంత్ర హక్కులు పునరుద్ధరించాలి. మహాలక్ష్మి పథకం వల్ల ఎదురయ్యే సమస్యలు పరిష్కరించాలి. కార్మికులపై వేధింపులు ఆపాలి.

11, గొర్రెల కాపరుల సమస్యలు పరిష్కరించాలి. గొర్రెల కాపరులకు రెండో విడత గొర్రెలు పంపిణీ చేయాలి.

12 వికలాంగులకు ప్రభుత్వం ఇస్తామన్న పింఛన్ 6000లు వెంటనే అమలు చేయాలి.

13, సూర్యాపేట జిల్లా కేంద్రంలో మినీ రవీంద్ర భారతి ఏర్పాటు చేయాలి.

14, దళితులపై దాడులు అరికట్టాలి. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలి. దళితుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాలి.

15, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి.

16, ప్రైవేటు టీచర్లకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి.

17,గిరిజన సమస్యల పరిష్కారానికి ఐటిడిఐ ఏర్పాటు చేయాలి.

## ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండపట్టణ పరిధిలోని 13వ వార్డు కౌన్సిలర్ పులి జాల లక్ష్మీ శ్రీనివాస్ దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ తోపాటు అభివృద్ధి బాటలో నడిచేందుకు బీజేపీ పార్టీని విడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కౌన్సిలర్ లక్ష్మీ, బీజేపీ కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు,బీజేపీ యువ నాయకులు ఆదిత్యకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ అనంతరం వార్డు కౌన్సిలర్ ఎమ్మెల్యే ని సన్మానించారు . ఈ సందర్భంగా లక్ష్మీ శ్రీనివాస్ ఆదిత్యకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మాట్లా డారు. రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ అందరికీ సంక్షేమ పథకాలను అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమంతో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు మార్కెట్ కమిటీ ఛైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ ఆలంపల్లి నర్సింహా, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, రాష్ట్ర నాయకులు హన్మంతు వెంకటేష్ గౌడ్,మాజి మార్కెట్ కమిటీ ఛైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, కొండమల్లేపల్లి పిఏసిఎస్ ఛైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యూనుస్, కౌన్సిలర్లు, పొన్నెబోయిన భూదేవి సైదులు,మురళీ,థౌఫిక్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రఘు రాములు , గౌరీ శంకర్,యువ నాయకులు బాబు రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ నీలగిరి వార్త

ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా నేడు దేవరకొండ పట్టణంలోని సాయి శివ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన స్త్రీ నిధి, బ్యాంక్ లింకేజి, వడ్డీ లేని రుణాలు, ఇందిరా మహిళా శక్తి పథకాల ద్వారా 140కోట్ల రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ చెక్కులను పంపిణీ చేశారు . ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ మహిళా సాధికరతే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నదని, సమాజంలో పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పిస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డిదేనని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాల్లోని మహిళలకు వడ్డీలేని రుణాలు, ఇందిరమ్మ గృహాలను మహిళల పేరిట మంజూరు చేయడంతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వాటిని నిర్వీర్యం చేసి మహిళలకు అన్యాయం చేసిందని తెలిపారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, మహిళల పేరిట ఇందిరమ్మ గృహాల మంజూరును పునరుద్ధరించిందని చెప్పారు.సాంకేతిక కారణాలతో రుణాలు మాఫీ కానీ రైతుల ఖాతాలో రూ.2,747.67 కోట్లు విడుదల చేశామన్నారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని పాతరేసిందని ధ్వజమెత్తారు. కనీసం సచివాలయానికి కూడా రాకుండా నియంత పాలన సాగించారని మండిపడ్డారు.రాష్ట్రాన్ని దుర్మార్గంగా పాలించడం వల్లే బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లాలో అడ్రస్ లేకుండా పోయిందన్నారు. ధనిక రాష్ట్రాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చిందని ఎమ్మెల్యే విమర్శించారు. ఆ అప్పులపై నెలకు రూ.6 వేల కోట్ల వడ్డీలు కట్టాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.దుర్భర ఆర్థిక పరిస్థితుల్లోనూ అన్నదాతలకు రుణమాఫీ, సన్నాలకు బోనస్ ఇవ్వడంతో పాటు రైతులను నుంచి సకాలంలో ధాన్యం కొనుగోలు చేస్తున్నామని ఎమ్మెల్యే బాలు నాయక్ తెలిపారు. ఇది రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని స్పష్టం చేశారు.గతంలో వైఎస్ఆర్ సీఎంగా ఉన్నప్పుడూ లక్షల ఎకరాల ఆయకట్టుకు సంబంధించిన ప్రాజెక్టులు నిర్మించి నల్గొండ జిల్లాను సస్యశ్యామలం చేశారని ఎమ్మెల్యే బాలు నాయక్ కొనియాడారు. అదే స్ఫూర్తితో ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ,జిల్లా మంత్రులు నల్గొండలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసే బాధ్యతను తీసుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, దొంతం అలివేలు సంజీవ రెడ్డి,మున్సిపల్ ఛైర్మన్ ఆలంపల్లి నర్సింహా, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, పిఎసిఎస్ ఛైర్మన్లు డాక్టర్ వేణుధర్ రెడ్డి, కొంద్ర శ్రీశైలం యాదవ్,మాజీ జడ్పీటీసీ అరుణ సురేష్ గౌడ్,పలువురు మండల ఎంపీపీలు దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి,భవాని పవన్ కుమార్,పార్వతి చందు నాయక్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వేంకటేశ్వర్ రావు, చందంపేట మండల పార్టీ అధ్యక్షులు బాధ్య నాయక్,యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ, మాజీ సర్పంచులు పాప నాయక్,రంగయ్య గౌడ్, లక్ష్మి, మాజీ ఎంపిటీసీలు గౌతమి,గడ్డం వెంకటయ్య, యువ నాయకులు బాబు రామ్ నాయక్, పిడిశేఖర్ రెడ్డి,ఆర్డీవో రమణా రెడ్డి, ఏపీఓ లు,మహిళా సంఘం అధ్యక్షురాలు, నియోజక వర్గ మహిళామణులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుగా ఎస్ కే యాకూబ్



నీలగిరి వార్త గరిడేపల్లి

సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులుగా గరిడేపల్లి మండలం అబ్బిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన ఎస్ కే యాకూబ్ ఎంపికయ్యారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో మూడు రోజుల పాటు జరిగిన సిపిఎం పార్టీ జిల్లా మూడో మహాసభలలో జిల్లా కమిటీ సభ్యులుగా యాకూబ్ ను ఎంపిక చేశారు. షేక్ యాకూబ్ ప్రస్తుతం గరిడేపల్లి మండలం సిపిఎం పార్టీ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. 1989లో సిపిఎం పార్టీలో సభ్యునిగా ఉన్న యాకూబ్ 1990లో అబ్బిరెడ్డిగూడెం గ్రామ శాఖ కార్యదర్శిగా పనిచేశారు. అనంతరం 2007లో ట్రాక్టర్ల సంఘం గరిడేపల్లి సిఐటియు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. నాలుగు సార్లు మండల కార్యదర్శిగా ఎన్నికై పనిచేస్తున్న యాకూబ్ ను జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఎంపిక చేయడం పట్ల పలువురు సిపిఎం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా యాకూబ్ మాట్లాడుతూ మండలంలో సిపిఎం పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## ఎస్సైని కలిసిన నూతన కానిస్టేబుళ్లు



నీలగిరి వార్త గరిడేపల్లి

గరిడేపల్లి పోలీస్ స్టేషన్ లో నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుల్ ఎస్సై చలికంటి నరేష్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. 2024 బ్యాచ్ కు చెందిన 5 గురు కానిస్టేబుళ్లు, 3 గురు మహిళా కానిస్టేబుల్ మొత్తం 8 మంది గరిడేపల్లి పోలీస్ స్టేషన్లో సోమవారం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఎస్సై నరేష్ మాట్లాడుతూ పోలీస్ వృత్తి ఎంతో బాధ్యతాయుతమైనదని, ఆ బాధ్యతను సక్రమంగా నిర్వహించాలని కానిస్టేబుల్ లకు సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాలను కచ్చితంగా పాటిస్తూ మంచి పేరు సంపాదించాలన్నారు. బాధ్యతలు నిర్వహించే క్రమంలో తమ సహకారం ఖచ్చితంగా ఉంటుందని ఎస్సై తెలియజేశారు.

## ఇండియన్ బ్రిలియంట్ ఒలింపియాడ్ ఆధ్వర్యంలో విజయం సాధించిన విద్యార్థులు



నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్

బెయిలినేట్ ఒలిమ్ విద్యా సంవత్సరం: 2024-25 విద్యా సంవత్సరానికి గాను విజయ విద్యా మందిర్ హై స్కూల్ హుజూర్ నగర్ నందు సెప్టెంబర్ నెలలో ఇండియన్ బ్రిలియంట్ ఒలింపియాడ్ ఆధ్వర్యంలో భారతదేశ స్థాయిలో నిర్వహించిన పెయింటింగ్ ఒలింపియాడ్‌లో నాలుగవ తరగతి విద్యార్థి బయ్యారపు అభిషేక్ చిత్రీకరించిన చిత్ర పటానికి 36/50 మార్కులతో గోల్డ్ మెడల్ సాధించినాడు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ కుసుమ గోల్డ్ మెడల్ విన్నర్ బయ్యారపు అభిషేక్ ప్రతిభను మెచ్చుకొని అభినందనలు తెలిపి ప్రతిభ అవార్డ్ మరియు ఒలింపియాడ్ సర్టిఫికేట్ అందించారు. మరియు ఆయా తరగతులలో మరి కొంతమంది విద్యార్థులు వారి యొక్క ప్రతిభను ప్రదర్శించారు ఈ సందర్భంగా తల్లి దండ్రులు తమ ప్రతిభని చూసి సంతోషం వెలిబుచ్చారు.తోటి విద్యార్థులు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నగేష్, క్రాంతి,శ్రీకాంత్, శ్రీధర్, నాగులు పాషా,ఫరీనా అనుష, రమ, భవాని, సల్మా, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలన పై చార్జిషీట్ విడుదల చేసిన బిజెపి నాయకులు



**ఆర్మూర్ ప్రతినిధి డిసెంబర్ 2 : (నీలగిరి వార్త)**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి హైదరాబాదులోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కాంగ్రెస్ సంవత్సర పాలన విషయంలో చార్జ్ షీట్ విడుదల చేయడమైనదని. దాంట్లో భాగంగా రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాల మేరకు సోమవారం ఆర్మూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో భారతీయ జనతా పార్టీ ఆర్మూర్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో చార్జీ షీట్ ను విడుదల చేసారు .ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధులు జెస్సు అనిల్ కుమార్, కలిగోట గంగాధరు లు మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల, పేరు మీదట తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తయినప్పటికీ ఎక్కడి గొంగళి అక్కడే అనే చందంగా సమస్యలు తెలంగాణ రాష్ట్రంలో తిష్ట వేసి కూర్చున్నాయి. గత ప్రభుత్వం లో ఉన్నటువంటి కేసీఆర్ ఈ తెలంగాణ రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి అయినప్పుడు ప్రజలు ఎంతో సంతోషించి తెలంగాణ అభివృద్ధి చెందుతుందని సకల జనుల సమస్యలు పరిష్కార మవుతాయని భావించారు. కానీ నియంత పోగడ కారణంగా ప్రజలు టిఆర్ఎస్ ను బొందపెట్టి మార్పు కోసం కాంగ్రెస్ ను ఎన్నుకొని రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేస్తే పాత సీసాలో కొత్త సారా మాదిరిగా పాలకులు మారారే తప్ప విధానాలు యధావిధిగా ఉన్నాయ నిపేర్కొన్నారు. మారింది పాలకులే తప్ప పరిపాలన కాదని, ఆరు గ్యారంటీలు 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదని, నోచుకోలేని హామీలు ఇంకా ఎన్నో ఉన్నాయని ఈ రాష్ట్రానికి కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏం చేశారని వేల కోట్ల రూపాయలు అప్పు చేయడం జరిగిందని బీసీలకు ఇస్తామన్నటువంటి నిధులు ఏమయ్యాయని అధికార ప్రతినిధులు ప్రశ్నించారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం పేరిట దోపిడీ చేస్తే ఇప్పటికీ చర్యలు లేవన్నారు. కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఇచ్చిన హామీలే కాదు ఇవ్వనటువంటి హామీలను సైతం ఈ దేశంలో నెరవేస్తా ఉందని రాబోయే కాలంలో జరిగే మున్సిపాలిటీ ఎన్నికలలో ఆర్మూర్ కాంగ్రెస్ నాయకులకు తగిన జవాబు మున్సిపాలిటీ ఎన్నికలలో చూపిస్తామన్నారు. ఈ సమావేశంలో బిజెపి ఆర్మూర్ పట్టణ ప్రధాన కార్యదర్శులు పోల్కం వేణు, పులి యుగంధర్, ఉపాధ్యక్షులు మీసాల రాజేశ్వర్, దొండి ప్రకాష్, బీజేవైఎం ఆర్మూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఉదయ్ గౌడ్, ఓబీసీ మోర్చా ఆర్మూర్ పట్టణ కార్యదర్శి రెడ్డబోయిన దక్షిణామూర్తి, మిరియాల్కర్ కిరణ్, బిజెపి వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 2కే రన్ జెండా ఊపి ప్రారంభించిన మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి నిజాంసాగర్ చౌరస్తాలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా జిల్లా పురపాలక సంఘం ఆధ్వర్యంలో 2 కె రన్ నిర్వహించారు. నిజాంసాగర్ చౌరస్తా నుండి కళాభారతి వరకు నిర్వహించారు. మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ శ్రీహరి, టి.పి.ఓ గిరిధర్, ఎస్సై పర్వేజ్, జవాన్లు, మున్సిపల్ సిబ్బంది 300 మంది పైగా పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మదన్ మోహన్ ని కలిసిన సమగ్ర శిక్ష ఉద్యోగులు

- తమ సమస్యలపై అసెంబ్లీ సమావేశంలో మాట్లాడాలని కోరిన ఉద్యోగులు
- సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలంటూ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ కి సోమవారం నాడు హైదరాబాద్ లో తన నివాసం కలసి వారి సమస్యలతో కూడిన నివేదిక ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్ష లో కీలకంగా పని చేస్తున్న తమ కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, వెంటనే అప్పటి వరకు పే స్కేల్ అమలు చేయాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వంద రోజుల్లో మీ సమస్యలు పరిష్కరిస్తానంటూ ఇచ్చిన హామీని నెరవేర్చాలని, సీఎం పైన పూర్తి విశ్వాసం వుంది అన్నారు. వారి సమస్యలను అసెంబ్లీ సమావేశంలో మాట్లాడి సమస్యను పరిష్కరించే విధంగా న్యాయం చేస్తానని అయన తెలిపినారు. కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాజిద్ , ఉద్యోగ సంఘ సభ్యులు రాజు, కిరణ్ ఇతరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమం



### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు ప్రాంతాల నుండీ వచ్చిన ప్రజల సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,భూసంబంధ సమస్యలు, రుణాలు, రెండుపడక గదుల ఇళ్ల మంజూరు వంటి వాటిపై అర్జీలు రావడం జరిగిందని తెలిపారు. ప్రజావాణి లో వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులు పరిశీలించి సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ప్రజావాణిలో ఆదనపు కలెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, వి.విక్టర్, ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఈవో చందర్ నాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం బాల్య వివాహాల రహిత భారత్ పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. అంతకు ముందు జాతీయ వాయు కాలుష్య దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు.

## బంగ్లాదేశ్ హిందువులపై దాడులను నిరసిస్తూ కామారెడ్డిలో ర్యాలీ



**హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో డిసెంబర్ 4 న గాంధీ గంజి నుండి ఉదయం 10 గంటలకు**

**జిల్లా నలుమూలల నుండి హిందూ బంధువులు తరలి రావాలి**

**హిందూ ఐక్య వేదిక నాయకులు**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

బంగ్లాదేశ్‌లో గత కొంత కాలంగా హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా కామారెడ్డిలో బంగ్లాదేశ్ హిందువులకు మద్దతు ర్యాలీ నిర్వహిస్తున్నట్టు హిందూ ఐక్య వేదిక నాయకులు జిల్లా కేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలపడం జరిగింది. సందర్భంగా వి హెచ్ పి జిల్లా అధ్యక్షుడు నిత్యానందం, అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు గందే శ్రీనివాస్, పవన్ కుమార్ శర్మ మాట్లాడుతూ బంగ్లాదేశ్ హిందువులపై దాడులను నిరసిస్తూ, ఇస్కాన్ స్వామీజీ చిన్మయి ప్రభుదాస్ అరెస్టు ను ఖండిస్తూ, బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు ఆగలని కామారెడ్డిలో ర్యాలీ నిర్వహించనున్నమని అన్నారు. హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో డిసెంబర్ 4న గాంధీ గంజి నుండి ఉదయం 10 గంటలకు ప్రారంభమై జిల్లా కేంద్రంలోని పుర విధుల గుండా ర్యాలీ ఉంటుదని అన్నారు. జిల్లా నలుమూలల నుండి హిందూ బంధువులు తరలి రావాలనీ పిలుపునిచ్చారు. హిందూ ఐక్యత చాటి చెప్పి బంగ్లాదేశ్ హిందువులకు మద్దతు తెలపాలనీ విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమములో ఐక్య వేదిక నాయకులు శ్రీకాంత్, భరత్, శ్రీనివాస్, రవీందర్, ప్రవీణ్ , లింగారవ్, రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అల్పసంఖ్యాకుల గురుకుల పాఠశాలను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలోని 15,16వ వార్డులోని అకస్మాత్తుగా తెలంగాణ అల్పసంఖ్యకుల గురుకుల పాఠశాలను, మరియు ప్రభుత్వ వెనుకబడిన తరగతుల కళాశాల బాలికల వసతి గృహాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇబ్బంది కలగకుండా చూడాలనేదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక కోరిక, విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని పెట్టాలని ఆదేశించారు. అలాగే మెనూ ప్రకారం భోజనాన్ని ఆకు కూరగాయలను, గుడ్లు, పప్పు, ఉండేటట్టు చూడాలని,పాఠశాల సిబ్బందికి, మంచినీటి సౌకర్యం కూడా ఉండేటట్టు చూడాలని ఆదేశించారు,ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ చాట్ల వంశీకృష్ణ,వనిత రామ్మోహన్,పిడుగు మమతా సాయి బాబా, పాత శివ కృష్ణమూర్తి, పాఠశాల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వానివి 6 అబద్ధాలు- 66 మోసాలు



**తెలంగాణ ప్రజల పరిస్థితి పెనంపై నుండి పొయ్యిలో పడ్డట్టు అయ్యింది**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వంపై ఛార్జ్ షీట్ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణా తారా మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బీజేపీ జిల్లా కార్యాలయంలో బీజేపీ నాయకులు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై చార్జిషీట్ విడుదల చేయటం జరిగింది.

ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలు అరుణా తార మాట్లాడుతూ తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం పై నుండి పొయ్యిలో పడ్డట్టు అయ్యిందని బిఎస్ఆర్ ప్రభుత్వం పై వ్యతిరేకతతో కాంగ్రెస్ కి ఓటు వేస్తే అంతకు మించి ఇబ్బందులకు గురి చేస్తోందని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానివి 6 అబద్ధాలు– 66 మోసాలని అన్నారు. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ కామారెడ్డి బిసి డిక్లరేషన్ యేటు పోయిందని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రైతు భరోసా సరిగా రాలేదని యాసంగి పంటకి రైతు భరోసా, కౌలు రైతులకు భరోసా ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. మహిళలకు ఇస్తా అన్న 2500, చదువుకున్న విద్యార్థులకు స్కూటీ, కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఏమైనట్టు అని ప్రశ్నించారు. గృహజ్యోతి అమలు సరిగ్గా లేదని చాలా మంది ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి కొత్తగా ఒక్క పించన్ గాని, రేషన్ కార్డు గాని మంజూరు చేయలేదని దుయ్యబట్టారు. నిరుద్యోగులకు ఇస్తా అన్న 4000 నిరుద్యోగ భృతి ఏమైందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమం లో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి, సీనియర్ నాయకులు మురళీధర్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణాల లక్ష్మారెడ్డి, నీలం చిన్న రాజులు, రంజిత్ మోహన్ జిల్లా ప్రధాన కార్యదర్శులు నరేందర్ రెడ్డి, రవీందర్ రావు నాయకులు శ్రీకాంత్, శ్రీనివాస్, లింగారావు, వేణు, తదితరులు పాల్గొన్నారు.



## ఆటో డ్రైవర్‌లు అందరికీ అవగాహన సదస్సును ఏర్పాటు





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలో నడిపిస్తున్నటువంటి ఆటో డ్రైవర్ల అందరికీ అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. దీనిలో భాగంగా కామారెడ్డి డి.ఎస్.పి నాగేశ్వరావు ఆటో డ్రైవర్ని ఉద్దేశించి "మై ఆటో ఇస్ సేఫ్" అనే అంశంపై ఆటో డ్రైవర్లకు పలు సూచనలు చేయడం జరిగింది. ఇందులో భాగంగా ఆటోకు ఉండాల్సిన కాగితాలు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, మద్యం సేవించి వాహనం నడపకుండా ఉండడము, మొదలగు వాటిపై సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ సీఐ, ఎస్ఐలు, సిబ్బంది, దాదాపుగా 120 మంది ఆటో డ్రైవర్ లు పాల్గొనడం జరిగింది.

## ఆటల పోటీలను ప్రారంభించిన అధికారులు..



**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**

మందమర్రి అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఏరియాలోని సింగరేణి పాఠశాల మైదానంలో సోమవారం మనోవికాస్ పాఠశాల విద్యార్థులకు క్రీడలన నిర్వహించారు. క్రీడా కార్యక్రమాలను డి.వై.పి.ఎం ఎం.డి ఆసిఫ్, క్రీడల గౌరవ కార్యదర్శి కార్తీక్, టి.సురేఖ, మనోవికాస్ ప్రత్యేక పాఠశాల ఇంచార్జ్ లు జెండా ఊపి ప్రారంభించారు. మనోవికాస్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఈ క్రీడలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు తేది మూడవ తేదీన బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మనోవికాస్ పాఠశాల సిబ్బంది, మరియు పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వారసత్వ వీఆర్ఏ లకు వెంటనే అపాయింట్ మెంట్ లెటర్లు ఇవ్వాలి

### సిఐటియు జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

సోమవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద వీఆర్ఏలు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ ధర్నాకు సిఐటియు జిల్లా కన్వీనర్ కే. చంద్రశేఖర్ మద్దతు తెలుపుతూ మాట్లాడారు వీఆర్ఏల వారసులకు జీవో నెంబర్ 81 ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వారి పిల్లలకు వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వీఆర్ఏ లకు అనేక అనేక ఇబ్బందులు ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యోగాలు కల్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక ప్రభుత్వంగా కాకుండా కార్మిక కర్షక రైతు ప్రభుత్వం గా ఉండాలని మేము కోరుకుంటున్నాం అన్నారు. కార్మికుల సమస్యల హామీలను పక్కనపెట్టి ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తే గత ప్రభుత్వాలకు పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షుడు జాదవ్ దేవయ్య, అశోక్, పండరి, రాజేందర్, హనుమాన్లు, వేణు, ఉదయ్, శివ శంకర్, భూమయ్య, రాములు పాల్గొన్నారు.

# ప్రజా అవసరాలను తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం...

### వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్..

### సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన



**కారేపల్లి నీలగిరివార్త ప్రతినిధి సుమంత్**

కారేపల్లి మండల పరిధిలోని రేలకాయలపల్లి తవిసి బోడు పలు గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణానికి సోమవారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాజీ సర్పంచ్ మాలోత్ కిషోర్ ఎక్స్ ఎంపీపీ పగడాలు మంజుల శిలాఫలకాన్ని ఆవిష్కరించి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని గ్రామాలలో అభివృద్ధి పనులను గుర్తించి వాటికి కార్యరూపం దాలుస్తున్నామని తెలియజేశారు గ్రామాలలో పలు సమస్యల పైన ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు వాటిని కూడా పరిశీలించి వెంటనే చర్యలు తీసుకుంటామని తెలియజేశారు అన్ని గ్రామాలలో మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని ప్రజలందరికీ తెలియజేశారు మండల పరిధిలోని రేలకాయలపల్లి తవిసి బోడు మోట్ల గూడెం పలు గ్రామాలలో సిసి రోడ్ల అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాలోత్ కిషోర్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పగడాల మంజుల బానోత్ చందర్ మాలోత్ శంకర్ తార ఎం నరేష్ పాయం రమేష్ అగ్రికల్చర్ ఏవో నరేష్ ఎస్సై రాజారాం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే ప్రభుత్వ లక్ష్యం



**ఖమ్మం( మధిర), నీలగిరి వార్త ప్రతినిధి, డిసెంబర్ 2:**

రాష్ట్రంలో ప్రజా ఆకాంక్షను నెరవేర్చడం కోసమే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, రాష్ట్ర ప్రజలకు తామిచ్చిన హామీలను అమలు చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నదని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా సోమవారం మధిర పట్టణంలోని రెడ్డి గార్డెన్స్ లో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమాన్ని మధిర మునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లత తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి విజయోత్సవ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, పేదల సంక్షేమమే పరమావధిగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. పేదింటి ఆడబిడ్డలను ఆదుకోవడం కోసమే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల లోపు విద్యుత్ ఉచితంగా సరఫరా చేయడం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందచేయడం, ఆరోగ్యశ్రీని 10 లక్షలకు పెంచడం జరిగిందని అన్నారు. విద్య, వైద్యానికి పెద్దపీట వేసి, అన్ని రకాల మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. విజయోత్సవ కార్యక్రమంలో అంతడుపుల నాగరాజు కళాబృందం ప్రదర్శించిన ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా చైర్మన్ కళాకారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఏ. గౌస్, మధిర తహసీల్దార్ రాంబాబు, మునిసిపల్ కమీషనర్ సంపత్ కుమార్, ఎంపిడివో వెంకటేశ్వర్లు, ఏఎస్ డబ్ల్యుఓ వెంకటేశ్వర రావు, మునిసిపల్ వైస్ చైర్ పర్సన్ విద్యాలత, మునిసిపల్ కౌన్సిలర్లు మునుగోటి వెంకటేశ్వర రావు, సీనియర్ కళాకారులు పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్, మండల నాయకులు సూరంశెట్టి కిషోర్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# సాగునీరందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు

### రఘునాథపాలెంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

### చేసిన మంత్రి తుమ్మల

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ -2:**

రైతు పొలాలకు సాగునీరు అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం మంత్రి, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి రఘునాథపాలెం మండలంలో పర్యటించి ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. నిధులతో శివాయి గూడెం గ్రామం నందు 21 లక్షల 50 వేలతో చేపట్టిన (5) అంతర్గత సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు, పువ్వాడ నగర్ గ్రామం నందు 78 లక్షలతో చేపట్టిన 11 అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, మంచుకొండ గ్రామంలో ఒక కోటి 34 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మంచుకొండ గ్రామం తో అనేక సంవత్సరాలుగా తనకు పరిచయం ఉందని, ఇక్కడ మంచి నీళ్లు, పాఠశాలలో నిర్వహించిన అనేక కార్యక్రమాల్లో భాగం పంచుకునే అవకాశం తనకు లభించిందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలు చేస్తున్నామని, అర్హులు ఎవరికైనా పథకాలు అమలు కాకపోతే మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని మంత్రి సూచించారు. విద్యుత్ నిరంతరాయంగా సరఫరా చేస్తున్నామని, డైట్ చార్జీలు, మెస్ చార్జీలు గణనీయంగా పెంచామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడతలో నిరుపేదలకు ప్రాధాన్యత అందిస్తూ లబ్ధిదారులను ఎంపిక చేయాలని, ఎటువంటి అవకతవకలు పాల్పడవద్దని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# శత కవి సమ్మేళనంలో కట్టెకోలకు సత్కారం

### అభినందించిన అమరావతి ఆర్ట్ ఫౌండేషన్లు





**ఖమ్మం, నీలగిరి వార్త, డిసెంబర్ 2:**

ఆర్ట్ ఫౌండేషన్, అమరావతి ఫౌండేషన్ ల వ్యవస్థాపక అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జానపద అకాడమీ తొలి అధ్యక్షులు, కళా రత్న డాక్టర్ పొట్లూరి హరికృష్ణ ఆధ్వర్యం లో ఆదివారం విజయవాడలోని బుక్ ఫెస్టివల్ సొసైటీ భవనంలో పోయెట్రీ శత కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన కవులు పాల్గొన్నారు. ఖమ్మం నగరానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కవి, రచయిత కట్టెకోల చిన నరసయ్య 'కొడుకు ల్లారా' శీర్షికన రాసిన కవితను ఈ సమ్మేళనంలో ఆలపించారు. అనంతరం జరిగిన సన్మాన సభలో కళా రత్న డాక్టర్ పొట్లూరి హరికృష్ణ, అమరావతి ఫౌండేషన్ అధ్యక్షులు విజయలక్ష్మి. కళాపోషకులు గోళ్ళ నారాయణ, సాహితీవేత్తలు బివివి సత్యనారాయణ, ఎస్ డి సుభాని, శత కవి సమ్మేళనం సమన్వయకర్తలు యాళ్ళ ఉమామహేశ్వరి, నందివాడ చిన్నా దేవి తదితర నిర్వాహకులు కట్టెకోలకు శాలువా కప్పి, మెమెంటో, ప్రశంసా పత్రాలను అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు నరసయ్యను అభినందించారు.

# అట్టహాసంగా జరిగిన ప్రజా ప్రభుత్వం విజయోత్సవాలు

### -అద్భుతంగా సాగిన నృత్య రూపక కళా ప్రదర్శనలు.

### -ఖిలా వరంగల్ మధ్య కోట కీర్తితోరణాల ప్రాంగణంలో వైభవంగా విజయోత్సవాల నిర్వహణ





**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమానికి పాటు పడుతూ సమర్థవంతంగా అమలు చేస్తున్న పథకాలను తమ కళారూపాల ద్వారా అద్భుతంగా వివరిస్తూ ఆలేఖ్య పుంజాలా బృందంచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం ఖిలా వరంగల్ లోని మధ్య కోట కీర్తితోరణాల ప్రాంగణంలో నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, తెలంగాణ రాష్ట్ర నృత్య నాటక అకాడమీ కార్యదర్శి మనోహర్ ముఖ్య అతిథులుగా, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు బోసువర్ణ సురేష్, ఉమా దామోదర్ యాదవ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో తెలంగాణ సంగీత, నాటక అకాడమీ చైర్ పర్సన్ ప్రొ. ఆలేఖ్య పుంజాలా బృందం ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ అద్భుతంగా నృత్య రూపక కళా ప్రదర్శనలతో సాగిన కళాయాత్ర ప్రదర్శనలో సంవత్సర కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా అమలు ,.తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను చాటుతూ ప్రభుత్వ సంక్షేమ పాలనను ఆవిష్కరింప జేస్తూ వివరించిన తీరు వీక్షకులకు ఆకట్టుకున్నాయి. అంతకుముందు వరంగల్ జిల్లా సాంస్కృతిక సారథి కళకారులు ఆలపించిన పాటలు, నృత్యాలు ప్రజా పాలన విశిష్టత చాటాయి. వివిధ ప్రదర్శనలతో మధ్యకోట కీర్తి తోరణం ప్రాంగణమంతా సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో డిపిఆర్ ఆయూబ్ అలీ, డీఈఓ జ్ఞానేశ్వర్, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి బాలకృష్ణ, తహసీల్దార్ నాగేశ్వర్ రావు, పలువురు కళాకారులు, కళాభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 2:**

ప్రజలు తమ సమస్యల పరిష్కారం కొరకు సమర్పించిన అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం గ్రీవెన్స్ డే పురస్కరించుకుని కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. కలెక్టరేట్ లో చేయూత పింఛనులు, సదరం సర్టిఫికెట్ లకు సంబంధించిన దరఖాస్తు, ఫిర్యాదుల సహాయక కేంద్రాన్ని జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డా. పి.శ్రీజ తో కలిసి పరిశీలించి వచ్చిన దరఖాస్తులను రిజిస్టర్ లో ఎప్పటికప్పుడు నమోదు చేసి పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని ఆదేశించారు. గ్రీవెన్స్ సెల్ లో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన క్రింద శిక్షణ పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు బ్యాంకర్లు లోన్ల విషయంలో ఇబ్బందులు పెడుతున్నారని, వీటిని పరిష్కరించి లబ్ధిదారులకు రుణాలు త్వరగా మంజూరు అయ్యేలా చూడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, లీడ్ బ్యాంక్ మేనేజర్కు రాస్తు నిబంధనల ప్రకారం రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. బోనకల్ మండలానికి చెందిన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ప్రతినిధులు మండల కేంద్రంలో ఉన్న 3 మద్యం దుకాణాలలో మద్యం అధిక రేట్లను అరికట్టాలని, బెల్ట్ షాపులను నియంత్రించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్కు రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం నగరం వేణుగోపాల్ నగర్కు చెందిన ఎం. వెంకట నరసమ్మ తన ఇంటికి ఆన్ లైన్ పన్ను జనరేట్ కావడం లేదని, తమ ఇంటి నెంబర్ కూడా తప్పుగా నమోదు అయిందని, వీటిని సరి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. తిరుమలాయపాలెం మండలం రమణ తండా కు చెందిన ఎం. సునీత ఆశ వర్కర్ గా పని చేస్తున్నానని, ఆరోగ్య సమస్యల వల్ల మధ్యలో విధులకు హాజరు కాలేదని, ప్రస్తుత ఆరోగ్యం కుదుటపడిందని తనకు మరోసారి ఆశ వర్కర్ గా విధులలో చేర్చుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కు రాస్తూ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి రాజేశ్వరి, కలెక్టరేట్ పరిపాలన అధికారిణి అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన ఎస్. ఐ కుటుంబానికి భద్రత చెక్కును అందజేసిన సిపి



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ పోలీస్ కమిషనరేట్లో ఎస్. ఐ గా విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాలతో హాస్పటల్ లో చికిత్స పొందిన గత సెప్టెంబర్ 17వ తేదీన మరణించిన ఎస్. ఐ మొగిలి కుటుంబానికి పోలీస్ భద్రత మంజూరు 16లక్షల రూపాయల చెక్కును వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా చేతుల మీదుగా చెక్కును అందజేశారు. మరణించిన ఎస్.ఐ ప్రస్తుత స్థితిగతులపై పోలీస్ కమిషనర్ ఆరా తీశారు. ఈ కార్యక్రమం ఎ. ఓ రామకృష్ణ పాల్గొన్నారు.

# ఉప రాష్ట్రపతితో సమావేశమైన ఎంపీ రవిచంద్ర



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధనఖర్ తో సమావేశమయ్యారు. పార్లమెంట్ సమావేశాలు కొనసాగుతున్న సందర్భంగా రాజ్యసభలోని ఛైర్మన్ ఛాంబర్ కు ఎంపీ రవిచంద్ర సోమవారం ఉదయం వెళ్లి ధనఖర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

# మర్రిపల్లి కేజీబీవీలో అతిథి ఉద్యోగాలకు ఆహ్వానం

### ప్రస్తుత సంవత్సరానికి మాత్రమే ప్రిన్సిపాల్ శకుంతల



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ రూరల్ మర్రిపల్లి కస్తూరిబా విద్యాలయంలో ఖాళీగా ఉన్న సిఆర్ టి బయోసైన్స్ మరియు హిందీ టీచర్ ఉద్యోగాలకు అతిథి ఉపాధ్యాయులుగా పనిచేసేందుకు ఆసక్తి గల మహిళా అభ్యర్థులు ప్రస్తుత విద్య సంవత్సరానికి మాత్రమే కావలెను 6వ తేదీ శుక్రవారం వరకు మర్రిపల్లి కేజీబీవీ పాఠశాలలో అభ్యర్థులు హాజరు కాగలరని ప్రిన్సిపల్ శకుంతల తెలిపారు మరియు అభ్యర్థులు రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందినవారై ఉండాలి అని సంబంధిత సర్టిఫికెట్లతో హాజరుకావాలని తెలిపారు.

# డిసెంబర్ 5న ఇందిరమ్మ ఇండ్ల యాప్ ప్రారంభం

### సంక్రాంతి తర్వాత రైతులకు రైతు భరోసా నిధులు అందిస్తాం

### ఎన్నికల వరకే రాజకీయాలను పరిమితం చేయాలి

### నేలకొండపల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న మంత్రి పొంగులేటి



**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 2:**

డిసెంబర్ 5న తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం రూపొందించిన యాప్ ను ప్రారంభించుకుంటున్నామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నేలకొండపల్లి మండలంలో పర్యటించి ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. నిధులతో గువ్వలగూడెంలో 25 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, కొత్త కొత్తూరులో 20 లక్షలతో, భైరవునిపల్లిలో 25 లక్షలతో, రాయి గూడెంలో 30 లక్షలతో, మంగాపురం తండాలో 40.2 లక్షలతో నిర్మించనున్న సి.సి. రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి కొత్త కొత్తూరులో నేలకొండపల్లి మండలానికి చెందిన 28 మంది లబ్దిదారులకు సుమారు 10 లక్షల రూపాయల సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డిసెంబర్ 3 నాటికీ ఎన్నికల ఫలితాలు వచ్చి సంవత్సరం అవుతుందని, ప్రజల ఆకాంక్షల మేరకు ఇందిరమ్మ రాజ్యం రాష్ట్రంలో ఏర్పడిందని, మీరు ఆశీర్వదించి గెలిపించినందుకు తాను మంత్రి స్థాయికి ఎదిగానని అన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు, తరువాత అన్ని ప్రాంతాలు, అన్ని వర్గాల ప్రజలు మన వారిగానే భావించి వారి అభ్యున్నతికి కృషి చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం రైతును రాజు చేసే దిశగా అన్ని కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. సంవత్సర కాలంలో ప్రజా ప్రభుత్వం సాధించిన విజయాలు ప్రజలకు తెలియజేసేందుకు ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని అన్నారు. నవంబర్ 30న మహబూబ్ నగర్ జిల్లాలో అద్భుతంగా లక్షలాది మంది రైతుల సమక్షంలో రైతుల పండుగ కార్యక్రమం నిర్వహించామని అన్నారు. ఆర్థికంగా రాష్ట్రంలో అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేస్తున్నామని, అందులో భాగంగా రైతుల పండగ సందర్భంగా నాల్గవ విడత సుమారు 2800 కోట్ల రైతు రుణమాఫీ సొమ్ము విడుదల చేసామని, ఇప్పటి వరకు 21 వేల కోట్ల రుణమాఫీ చేశామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ మన ప్రభుత్వం ఇస్తుందని, సంక్రాంతి తర్వాత రైతులకు రైతు భరోసా నిధులు కూడా అందిస్తామని అన్నారు. డిసెంబర్ 5న రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ల యాప్ ను ప్రాంభించుకుంటున్నామని, డిసెంబర్ 6 నుంచి ప్రతి గ్రామానికి బృందాలు వచ్చి నిరు పేదలను మొదటి విడతలో లబ్దిదారులుగా ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. పాలేరు అసెంబ్లీ నియోజకవర్గానికి అధికంగా ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ప్రజా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతగా పేదలకు 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇస్తున్నామని అన్నారు. రాబోయే 4 సంవత్సరాల పాటు నిరంతరాయంగా ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రెవెన్యూ డివిజన్ అధికారి నరసింహారావు, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వి. సీతారాములు, నేలకొండపల్లి తహసీల్దార్ మాణిక్య రావు, ఎంపీడీఓ. ఎర్రయ్య, ఏ.డి.ఏ. భూక్యా సరిత, ఏ.ఓ. రాధ, ప్రజాప్రతినిధులు, పంచాయతీ రాజ్ డి.ఈ. వంశీ, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.